ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 153 శుక్రవారం 22 - 05 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 153 Friday 22 - 05 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..



- ఝార్ఖండ్ డీజీపీ సమక్షంలో లొంగిపోయిన 25 మంది మావోయిస్టులు
- లైట్ మెషీన్ గన్స్ సహా పలు రకాల ఆయుధాల అప్పగింత
- అందరికీ పూర్తి పునరావాసం కల్పిస్తామన్న డీజీపీ

**వార్త సంధ్య, ఢిల్లీ, మే 21 :**
ఝార్ఖండ్‌లో మావోయిస్టు ఉద్యమానికి కోలుకోలేని మరో దెబ్బ తగిలింది. 25 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ సమక్షంలో వీరు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు సబ్ జోనల్ కమాండర్లు, - మిగతా 2 లో

## అసోం అసెంబ్లీలో ఆసక్తికర ఘటన.. మమతా బెనర్జీకి అనుకూలంగా నినాదాలు



- ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకార సమయంలో "మమతా దీదీ జిందాబాద్" అంటూ నినాదాలు
- మండియా నియోజకవర్గం
- నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అహ్మద్
- ఎన్నికలకు కొన్నిరోజుల ముందు టీఎంసీలో చేరిక

**వార్త సంధ్య, ఢిల్లీ, మే 21 :** అసోం శాసనసభ తొలిరోజు కొత్తగా ఎన్ని కైన 126 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకా రానికి సిద్ధమైన సమయంలో నాటకీయ పరి మాణం చోటుచేసుకుంది. తృణమూల్ కాం గ్రెస్ ఎమ్మెల్యే ఒకరర "మమతా దీదీ జిందా బాద్" అని నినాదాలు చేయడం కలకలం రేపింది. ప్రొటెం స్పీకర్ చంద్ర మోహన్ పటోవరీ, అసెంబ్లీ సెక్రటేరియట్ అధికారుల పర్య వేక్షణలో 126 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీ కారం చేశారు. అయి తే టీఎంసీ నుండి ఎన్నికైన ఏకైక - మిగతా 2 లో

## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!



- నిప్పుల కొలిమిలా ఏపీ
- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు
- వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక

## అమెరికాలో వృద్ధులే టార్గెట్... భారత కాల్ సెంటర్ మూసివేత

- వందలాది వృద్ధుల నుంచి మిలియన్ల కొద్ది డాలర్ల దోపిడీ
- మియామీకి చెందిన టెలి కమ్యూనికేషన్స్ ద్వారా మోసం
- ఆరేళ్ళ క్రితం దర్యాప్తు ప్రారంభం.. బయటకొచ్చిన భారతీయుల పేర్లు



**వార్త సంధ్య, ఢిల్లీ, మే 21 :**
అమెరికా, విదేశాల్లోని వృద్ధుల నుంచి లక్షలాది డాలర్లను దోచుకుంటున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక కాల్ సెంటర్ నెట్ వర్క్ ను అమెరికా అధికారులు మూసివేయించారు. వందలాదిమంది వృద్ధుల నుంచి మిలియన్ల కొద్దీ డాలర్లను - మిగతా 2 లో

## కనీస వేతనాలు భారీగా పెంచుతూ
# ప్రభుత్వం నిర్ణయం

- తెలంగాణలో కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం
- కార్మికుల కనీస వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం
- జూన్ 1 నుంచి అమల్లోకి పెంచిన వేతనాలు
- రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించిన ప్రభుత్వం
- జోన్-1-కార్పొరేషన్లు, జోన్-2- మున్సిపాల్టీలు , జోన్-3 గ్రామీణం



**వార్త సంధ్య, హైదరాబాద్, మే 21 :**
: రాష్ట్రంలో కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ ?న్యూస్ చెప్పారు. కార్మికుల కనీస వేతనాల పెంపునకు సంబంధించి మంత్రివర్గ ఉప సంఘం నివేదిక మేరకు తీసుకున్న నిర్ణయాలను రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. - మిగతా 2 లో

## కాళేశ్వరంలో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభం



2 లో

- పోటెత్తిన భక్తులు
- తొలి పుణ్యస్నానం ఆచరించిన కంచి పీఠాధిపతి, మంత్రులు
- 12 రోజుల పాటు కొనసాగనున్న పుష్కర వేడుకలు
- గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమం ఇది
- భక్తుల కోసం ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..



- పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
- 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
- గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు
- రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య

**వార్త సంధ్య, హైదరాబాద్, మే 21 :**
తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 23న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, అన్నదాతల సమస్యలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. - మిగతా 2 లో

## నారా లోకేష్ నేతృత్వంలోని కమిటీకి చంద్రబాబు దిశానిర్దేశం



- పారిశ్రామిక ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు వెంటనే ప్రారంభం కావాలని ఆదేశం
- ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల విలువైన 282 ప్రాజెక్టులకు ఆమోదం
- ఇప్పటికే 114 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వెల్లడించిన అధికారులు
- అనుమతులు, భూ కేటాయింపులు వేగవంతం చేయాలని సీఎం సూచన

**వార్త సంధ్య, అమరావతి, మే 21 :**
రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలు - మిగతా 2 లో

## తమిళనాడులో 59 ఏళ్ల తర్వాత కాంగ్రెస్‌కు మంత్రి పదవి ప్రమాణ స్వీకారంలో ఆసక్తికర ఘటన

**వార్త సంధ్య, ఢిల్లీ, మే 21 :**
తమిళనాడు రాజకీయాల్లో ఆరు దశాబ్దాల తర్వాత ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. సుదీర్ఘ విరామం అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామి అయింది. అయితే, ఈ చారిత్రక ఘట్టం ఒక ఆసక్తికర సన్నివేశానికి, చిన్నపాటి వివాదానికి వేదికైంది. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే.. - మిగతా 2 లో



## 'మావిగన్'ను ప్రతిపాదించింది అందుకే: జగన్



- స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్
- కేసీఆర్ రూ. 615 కోట్లతో అత్యాధునిక సచివాలయాన్ని కట్టారని ప్రశంస
- 'మావిగన్'కు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారని వ్యాఖ్య

**వార్త సంధ్య, అమరావతి, మే 21 :**
చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పెద్ద దురదృష్టమని వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో కూడా ఏపీకి రాజధాని లేకుండా పోయే ప్రమాదం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన- మిగతా 2

## "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత"

### మహానాడు వేదికగా ప్రతి ఒక్కరికీ చేరాలని దిశానిర్దేశం

- 'కార్యకర్తే అధినేత'
- స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు నిర్వహించేందుకు పొలిట్ బ్యూరో నిర్ణయం
- మహానాడులో 19 తీర్మానాలు చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయం
- ఏపీ-10, తెలంగాణ-4, అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానంపై చర్చ
- ఉమ్మడి తీర్మానాలు-4, రాజకీయ తీర్మానాలపై చర్చ
- బీసీలు తెలుగుదేశానికి కొండంత అండగా నిలిచారని సీఎం
- పొలిట్ బ్యూరో సమావేశంలో మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం
- "మహానాడు-2026" నిర్వహణ ప్రధాన అజెండాగా కీలక నిర్ణయాలు



**వార్త సంధ్య, అమరావతి, మే 21 :**
: తెలుగుదేశం మహానాడును ఈసారి "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు. సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ, పార్టీ వెన్నుదన్నైన బీసీలకు భరోసా ఇచ్చేలా మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనేది ప్రతిబింబించేలా శ్రేణులందిరినీ భాగస్వాములను చేస్తూ, సరికొత్త ఉత్సాహంతో ఈ వేడుకను పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో "మహానాడు-2026" నిర్వహణ ప్రధాన అజెండాగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా 2026 మహానాడును నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు మహిళా సంక్షేమం, సాధికారత కోసం దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా టీడీపీ చేపట్టిన విప్లవాత్మక పథకాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించనున్నారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనలో మహిళల భాగ స్వామ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా చాటిచెప్పాలని - మిగతా 2 లో

vaartha sandhya
వార్త సంధ్య
RNI TGTEL/25/A5065



# సంపాదకీయం

## పశ్చిమాసియా కల్లోలంలో భారత్ అభివృద్ధి

మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. భారత్‌కు ఈ అవస్థలు అనివార్యం. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెన్వెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం, పిమ్మట రెండేళ్ళ దేశవ్యాప్తంగా తీవ్ర దుర్భిక్షం. గోరుచుట్టుపై రోకటిపోటులా 1973లో అరబ్బు దేశాలు-ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో చమురు ధరల పెరుగుదల. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ అల్లాడిపోయింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఆకలిదాడులకు దారితీసిన పరిస్థితులపై ప్రఖ్యాత నటుడు మనోజ్‌కుమార్ 'రోటీ కపడా ఔర్ మకాన్' అనే సినిమా నిర్మించారు. ఈ దేశభక్తి ప్రపూరిత సినిమాను ఆ తరం వారు విశేషంగా ఆదరించారు. 1970ల్లో బాక్సాఫీసు బద్దలుకొట్టిన బాలీవుడ్ సినిమాలలో అదొకటి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే, నాటి పరిస్థితులు గుర్తుకు వస్తున్నాయి. 1973లో అరబ్-ఇజ్రాయెల్ యుద్ధానికి ముందు చమురు పీపా ధర 1.5 డాలర్లు. మధ్యప్రాచ్యంలో యుద్ధాగ్నులు ప్రజ్వరిల్లిన ప్రతిసారీ చమురు ధర సైతం తప్పనిసరిగా అధికమవుతుంది. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం(1979) సంభవించిన తరువాత చమురు పీపా ధర 35 డాలర్లకు పెరిగింది! 1991లో మొదటి గల్ఫ్ యుద్ధం నాటి నుంచి ప్రస్తుత ఇరాన్ యుద్ధం వరకు చమురు ధర పలుమార్లు పెరిగింది. ధర పెరిగిన ప్రతిసారీ భారత్ ఆర్థిక పురోగతి ప్రమాదంలో పడుతూ వస్తోందని మరి చెప్పనవసరం లేదు. 1973 ఇజ్రాయెల్ యుద్ధం తాకిడిని చవిచూసిన తరువాత ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడటమూ అనివార్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఊహించిన విధంగా పెరిగింది. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతులు సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. గ్రామీణ సహకార విద్యుత్ సరఫరాలో సుప్రసిద్ధమైన సిరిసిల్లలోని 'సెస్'లో 70శాతం విద్యుత్ వ్యవసాయ రంగానికే వినియోగమవుతున్నది. అనేక రాష్ట్రాలలో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. ఇరాన్, ఇజ్రాయెల్, అరబ్ దేశాలు, అమెరికా రాజకీయాలు, సైనిక సమీకరణలు, భౌగోళిక పరిస్థితుల కారణంగా ఉత్పత్తి, సరఫరాలో ఏ కొద్దిపాటి అంతరాయం ఏర్పడినా భారత ఆర్థిక వ్యవస్థను అది ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అరేబియా సముద్ర తీరస్థ ఇరాన్, అరబ్ దేశాల నుంచే కాకుండా అమెరికా, రష్యా నుంచి సైతం భారత్ తనకు అవసరమైన చమురును దిగుమతి చేసుకుంటోంది. గల్ఫ్ నుంచి భారత్‌కు చమురు రవాణా ఖర్చు పీపాకు ఒక డాలర్ లోపు కాగా అమెరికా నుంచి ఆ రవాణా ఖర్చు 14.50 డాలర్లు. పైగా రవాణాకు పట్టే సమయమూ అధికమే. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఏడెనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవలసి ఉంటుంది. మధ్యప్రాచ్యంలోని సున్నిత ధార్మిక, రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక్కడ ఎక్కడా కూడా ఏ ఒక్క మాట తూలినా, తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించుకోవల్సివస్తుంది.

# కనీస వేతనాలు భారీగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి -** జూన్ 1 నుంచి పెంచిన వేతనాలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రాన్ని ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది.

కార్మికుల వేతనాల పెంపు ఇలా : బీఆర్ఎస్? ప్రభుత్వ హయాంలో కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కనీస వేతన పెంపుపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి పలు కీలక సిఫార్సులు చేసిందని వివరించారు. కార్మికులు సంతృప్తిగా ఉన్నప్పుడే ఉత్పత్తి బాగుంటుందన్నారు. అన్?స్కిల్, సెమీ స్కిల్, హైస్కిల్ కేటగిరీలుగా విభజించిందన్నారు. కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు గాను జోన్లను 3 జోన్లుగా విభజించామని తెలిపారు.

జోన్?-1లో మున్సిపల్ కార్పొరేషన్లు. జోన్?-2 మున్సిపాల్టీలు. జోన్?-3 కింద గ్రామీణ ప్రాంతాలు ఉంటాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జోన్?-1లో అన్?స్కిల్డ్? కార్మికుల వేతనంను రూ.12,750 నుంచి రూ.16వేలకు, సెమీ స్కిల్డ్? కార్మికుల వేతనం రూ. 13,592 నుంచి రూ.17వేలకు, స్కిల్డ్? కార్మికుల వేతనం రూ.రూ.13,772 నుంచి రూ.18,500కి, హై స్కిల్డ్? కార్మికులకు సంబంధించి రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచామని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్? నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు.

విదేశీ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి : స్కిల్స్? పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంచుకుంటేనే విదేశాల్లో రూ.2లక్షల వరకు వేతనం ఉంటుందని వివరించారు. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులు వ్యర్థమని ఆయన అభిప్రాయపడ్డారు. జర్మనీ, జపాన్, సింగపూర్‌లలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల వైట్‌కాలర్ ఉద్యోగాలకే ముప్పు అని బ్లూ కాలర్ ఉద్యోగాలకు ఉండదన్నారు. నైపుణ్యాలు ఉన్న వారు కావాలని విదేశాలు తమను సంప్రదిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు.

"ఏఐతో కోట్లాది ఉద్యోగాలకు ముప్పు వస్తోంది. జర్మనీ, జపాన్, సింగపూర్‌లో ఎన్నో ఉద్యోగాలు ఉన్నాయి. రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలి. ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదు. నైపుణ్యాలు ఉన్నవారు కావాలని విదేశాలు మమ్మల్ని సంప్రదిస్తున్నాయి. స్కిల్స్ పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నాం. ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదు. నైపుణ్యాలు పెంచుకుంటే విదేశాల్లో రూ.2 లక్షల వరకు వేతనం ఉంటుంది. నైపుణ్యాలు పెంచేందుకు ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేలు ఇస్తున్నాం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

గత ప్రభుత్వ హయాంలో హయాంలో కనీస వేతన సవరణ చేయలేదు : బీఆర్ఎస్? హయాంలో కనీస వేతన సవరణ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికులు సంతృప్తిగా ఉన్నపుడు మాత్రమే ఉత్పత్తి బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వేతనాల సవరణకు సీఎం రేవంత్ రెడ్డి ఒక కేబినెట్ సబ్? కమిటీని ఏర్పాటు చేశారని వివరించారు. కనీస వేతన సవరణ ప్రభావం 1.11 కోట్ల మందిపై ఉంటుందని తెలిపారు.

# "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత"

**మొదటిపేజీ తరువాయి -** చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" అనే బలమైన సందేశం ఈ మహానాడు వేదికగా ప్రతి ఒక్కరికీ చేరాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్, భౌతిక రూపాల కలయికతో హైబ్రిడ్ విధానంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రోజువారీ సమయపాలనకు పెద్దపీట వేస్తూ, రెండు రోజుల పాటు ఉదయం 9 గంటలకే మహానాడు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. క్షేత్రస్థాయి శ్రేణులను ఉత్తేజితం చేస్తూ ప్రతి ఒక్కరినీ ఈ వేడుకలో భాగస్వాములను చేయాలని అధినేత ఆదేశించారు.

మహానాడు నిర్వహణను కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా గ్రామాల్లోని క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. అన్ని క్లస్టర్లలో తెలుగువారి ఆరాధ్యదైవం, నందమూరి తారకరామారావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మహానాడుకు రెండు రోజుల ముందు నుంచే పండుగ వాతావరణం ప్రతిబింబించేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కార్యకర్త, అభిమాని ఇంటిపై టీడీపీ జెండాను రెపరెపలాడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం : పార్టీ భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించేలా పొలిట్ బ్యూరో సమావేశంలో మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. వీటితో పాటు మహానాడులో చర్చకు రానున్న వివిధ అంశాలపై చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రసంగించే ప్రతి వక్తా తమకు కేటాయించిన అంశంపై పూర్తి నిష్ణాతుడై ఉండాలని, ఎలాంటి సాగతీత లేకుండా, సమయపాలన పాటిస్తూ విషయాన్ని సూటిగా, స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ మహానాడులో విభిన్న ప్రాంతాల సమస్యలు, రాజకీయ ముఖచిత్రంపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు సంబంధించి 4, అండమాన్‌కు చెందిన 1 అంశంతో పాటు ఉమ్మడి అంశాలపై మరో 4 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. వీటికి తోడు రెండు రాష్ట్రాల్లోని తాజా రాజకీయ పరిస్థితులు, సవాళ్లపై ప్రత్యేక రాజకీయ తీర్మానం రూపంలో చర్చ జరగనుంది. పార్టీ ఆవిర్భావం నుంచి జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు తెలుగుదేశానికి కొండంత అండగా నిలిచారని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీసీల సర్వతోముఖాభివృద్ధికి, ఆర్థిక ఎదుగుదలకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందనే బలమైన సందేశాన్ని ఈ మహానాడు ద్వారా క్యాడర్‌లోకి పంపనున్నారు. పార్టీకి ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంకును ఎక్కడా చేజారిపోకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకొస్తున్న భారీ పెట్టుబడులు, సాధిస్తున్న ప్రగతిని మహానాడు వేదికగా ప్రజల ముందుకు తీసుకురానున్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ 'గొడ్డలి పార్టీ' సాగిస్తున్న కుట్రలను, విధ్వంసకర రాజకీయాలను ఈ వేదికగా ఎండగట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. "నా దేశం-నా బాధ్యత" నినాదంతో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కూడా ఈ మహానాడులో ప్రత్యేకంగా చర్చించనున్నారు.

## నారా లోకేష్ నేతృత్వంలోని కమిటీకి చంద్రబాబు దిశానిర్దేశం

**మొదటిపేజీ తరువాయి -** (ఎంవోయూలు), రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదించిన ప్రాజెక్టుల పురోగతిపై ఆయన గురువారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి సీఎం దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎస్ఐపీబీ ద్వారా రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని (గ్రౌండింగ్ అయ్యాయని) అధికారులు సమావేశంలో వివరించారు. మిగిలిన ప్రాజెక్టుల విషయంలో జాప్యం జరగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాటికి అవసరమైన అనుమతులు, భూ కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి, అవి కూడా త్వరగా గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తమిళనాడులో 59 ఏళ్ల తర్వాత
## కాంగ్రెస్‌కు మంత్రి పదవి.. ప్రమాణ స్వీకారంలో ఆసక్తికర ఘటన

**మొదటిపేజీ తరువాయి -** ప్రమాణం ముగిశాక పార్టీ నేతల పేర్లతో నినాదాలు చేయగా, గవర్నర్ చిరునవ్వుతోనే సున్నితంగా హెచ్చరించారు.నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వంలో కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత, కిళియూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్. రాజేశ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ పత్రంలోని వాక్యాలు చదివి పూర్తిచేసిన వెంటనే ఆయన, "కామరాజ్ నామం వర్ధిల్లాలి, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధిల్లాలి, ప్రజా నేత రాహుల్ గాంధీ వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. దీంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ వెంటనే స్పందించారు. "అది మీ ప్రమాణంలో భాగం కాదు" అని చిరునవ్వుతో చురక అంటించారు. గవర్నర్ వ్యాఖ్యకు రాజేశ్ కుమార్ కూడా నవ్వుతూనే బదులిచ్చి, పత్రాలపై సంతకం చేసేందుకు ముందుకు వెళ్లారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 1967 తర్వాత తమిళనాడు ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం పంచుకోవడం ఇదే ప్రథమం. ఇటీవలి ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి మెజారిటీకి కొద్ది సీట్లు తక్కువయ్యాయి. ఈ క్రమంలో 20 ఏళ్లుగా మిత్రపక్షంగా ఉన్న డీఎంకేతో బంధం తెంచుకుని, టీవీకే ప్రభుత్వానికి ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. డీఎంకే మిత్రపక్షంగా ఉన్నప్పటికీ గతంలో వారి మంత్రివర్గంలో కాంగ్రెస్‌కు ఎప్పుడూ చోటు దక్కలేదు. మే 10న విజయ్ తొమ్మిది మంది మంత్రులతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా, గురువారం జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు 21 మంది టీవీకే ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. దీంతో రాష్ట్రంలో కొత్త రాజకీయ సమీకరణాలు మొదలయ్యాయి.

## 'మావిగన్'ను ప్రతిపాదించింది అందుకే: జగన్

**మొదటిపేజీ తరువాయి -** 'మావిగన్' పేరు ఎత్తితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, భయంతో మంత్రులతో బూతులు మాట్లాడిస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... సున్నా నుంచి ప్రారంభించాల్సిన అమరావతి కంటే, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్న 'మావిగన్' ప్రాంతాన్ని ప్రత్యామ్నాయంగా చూపించామని జగన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు పలికారని, ఆ వాస్తవాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు తనపై, వైసీపీపై బురద జల్లుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. అమరావతిలో కేవలం రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని.. రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు కేవలం స్కామ్‌ల కోసమే ముందుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ. 47,387 కోట్లు అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో ఇప్పటికే రూ. 1,200 కోట్లతో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తాత్కాలిక భవనాలు ఉన్నప్పటికీ, మళ్లీ కొత్తగా కడతామనడం విచ్చలవిడి దోపిడీకి నిదర్శనమన్నారు. కొత్తగా నిర్మించ తలపెట్టిన 5 బిల్డింగ్‌ల అంచనాలను జగన్ ప్రశ్నించారు. ఈ ఐదు బిల్డింగుల డిజైన్లకే రూ. 401 కోట్లు తగలేశారని, మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 10,665 కోట్లుగా చూపించారని లెక్కలు కట్టారు. "ప్రస్తుత అంచనాల ప్రకారం చదరపు అడుగుకు నిర్మాణ వ్యయం రూ. 20,427 అవుతోంది. దీనికి ఫర్నీచర్, ఇంటీరియర్ ఖర్చులు కూడా కలిపితే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుంది. ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికే చదరపు అడుగుకు రూ. 4,500 లోపు ఖర్చవుతుంటే, ఇక్కడ ఇంత భారీ ఖర్చు దేనికి?" అని జగన్ నిలదీశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతోనే అత్యంత ఆధునిక సచివాలయాన్ని నిర్మించారని, కానీ ఏపీలో మాత్రం కొత్త టెండర్ల పేరుతో పాత కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

## భగీరథ్‌ను అప్పగించలేదు.. పోలీసులే అరెస్ట్ చేశారు

**మొదటిపేజీ తరువాయి -** తీసుకున్నారని తెలిపారు. తనకు పోలీసులు ఇచ్చిన సమాచారం ఇదేనని.. వారి మాటలనే తాను నమ్ముతానని పేర్కొన్నారు.

### అది సరెండర్ ఎలా అవుతుంది?

బండి సంజయ్ తన కుమారుడిని పోలీసులకు అప్పగించారనే ప్రచారాన్ని ముఖ్యమంత్రి ఖండించారు. ఒకవేళ ఆయనే అప్పగించాలనుకుంటే పోలీసులను ఇంటికి పిలిచి అప్పగించాల్సిందని అభిప్రాయపడ్డారు. రోడ్డు మధ్యలో ఉన్న అప్పా జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకుంటే అది సరెండర్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. అప్పా జంక్షన్ ఏమైనా బండి సంజయ్ ఇల్లా? అని నిలదీశారు.

### బాలిక విషయంలో రాజకీయం వద్దు

ఫిర్యాదు అందిన వెంటనే ప్రభుత్వం పద్ధతి ప్రకారం చర్యలు తీసుకుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సున్నితమైన కేసులో బీఆర్ఎస్ నాయకులు సిగ్గు తప్పి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వారే విచారణ జరిపి, వాళ్లే తీర్పులు ఇచ్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. పోక్సో కేసులో మైనర్ బాలిక వివరాలు వెల్లడిస్తే ఆ కుటుంబానికి ఎంతో ఇబ్బంది కలుగుతుందని, కేటీఆర్ రాజకీయాల కోసం ఒక బాలికను అడ్డుపెట్టుకోవడం సరికాదన్నారు.

## అమెరికాలో వృద్ధులే టార్గెట్... భారత కాల్ సెంటర్ మూసివేత

**మొదటిపేజీ తరువాయి -** ఈ సంస్థ దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి ఏళ్ళ తరబడి దర్యాప్తు చేసిన ఎఫ్‌బీఐ ఐదుగురు టెలీమార్కెటింగ్ మోసగాళ్ల నేరాలను నిరూపించింది. ఈ మేరకు బోస్టన్‌లోని ఎఫ్‌బీఐ ప్రకటించింది. మయామీకి చెందిన ఆడమ్ యంగ్, లాస్ వెగాస్‌కు చెందిన హారిసన్ గెవిర్జ్ టెలీకమ్యూనికేషన్ సంబంధిత సేవలను అందించే సంస్థను నడుపుతున్నారు. ఆ కంపెనీ కాల్ రూటింగ్, టెలిఫోన్ నెంబర్స్, కాల్ ట్రాకింగ్, కాల్ ఫార్వార్డ్ సర్వీసులు అందిస్తుంది. అయితే, ఈ సంస్థ సేవలను వాడుకుని భారతదేశానికి చెందిన కాల్ సెంటర్లు మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలిపారు. తమ సంస్థలో మోసాలు జరుగుతున్నట్లు యంగ్, హారిసన్లకు తెలుసు. ఆరేళ్ల క్రితం దర్యాప్తు ప్రారంభం కాగా, మరో ఐదుగురు భారతీయుల పేర్లు బయటకు వచ్చాయి. వీరంతా అమెరికన్లను లక్ష్యంగా చేసుకుని, భారత్ కేంద్రంగా టెలీ మార్కెటింగ్ మోసాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించారు. జగ్మీత్ సింగ్ విర్క్ అనే వ్యక్తిపై కూడా నేరం నిరూపణ అయినట్లు ఎఫ్‌బీఐ వెల్లడించింది.

## మహానాడు ఎలా జరుపుదాం?...
## పార్టీ అగ్రనేతలతో చంద్రబాబు సమావేశం



టీడీపీ మహానాడు ఏర్పాట్లపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించనున్న ఈ కార్యక్రమ అజెండాపై నేతలకు చంద్రబాబు కీలక దిశానిర్దేశం చేశారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కోసం రూపొందించిన 19 తీర్మానాలకు పొలిట్‌బ్యూరో ఆమోదం తెలిపింది. ఉండవల్లిలోని తన నివాసం నుంచి చంద్రబాబు వర్చువల్‌గా పాల్గొనగా, ఇతర నేతలు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభించాలని, ప్రతి వక్త తమకు కేటాయించిన అంశంపైనే సూటిగా, స్పష్టంగా మాట్లాడాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పార్టీకి మహిళలు, బీసీలు రెండు కళ్ల లాంటివారని పునరుద్ఘాటించారు. "మహిళలకు టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యాన్ని అందరికీ అర్థమయ్యేలా చాటాలి. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ మనకు వెన్నుదన్నుగా ఉన్నారు. వారి అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలి" అని నేతలకు సూచించారు. "కార్యకర్తే అధినేత" అనే నినాదం మహానాడులో స్పష్టంగా ప్రతిబింబించాలని, పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకును జాగ్రత్తగా కాపాడుకోవాలని స్పష్టం చేశారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు మంత్రం నేపథ్యంలో, ఈసారి మహానాడును మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ నుంచి హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అగ్రనేతలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైనుంచి ప్రసంగిస్తారు. పార్టీ క్యాడర్ కోసం రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

**మొదటిపేజీ తరువాయి -** మరో ఆరుగురు ఏరియా కమాండర్లు, 13 మంది చురుకైన హార్డ్‌కోర్ సభ్యులు ఉన్నారు. వీరంతా సుదీర్ఘకాలంగా ఝార్ఖండ్‌లోని అత్యంత క్లిష్టమైన కోల్హాన్, దట్టమైన సరంద అటవీ ప్రాంతాలలో తమ సాయుధ కార్యకలాపాలను నిర్వహిస్తూ భద్రతా దళాలకు సవాలుగా మారారు. ఈ లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఇందులో ఎల్ఎమ్‌జీ, ఇన్సాస్ రైఫిళ్లు, ఎస్ఎల్ఆర్ లు, 303 రైఫిళ్లు, దేశవాళీ తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో మహిళా మావోయిస్టులు కూడా ఉండటం గమనార్హం. 100కు పైగా తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉండి, సుదీర్ఘకాలంగా మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న టాప్ కమాండర్ సాగెన్ అంగారియా అలియాస్ డొకోల్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంతటి కీలక నేతలు, కేడర్ ఒకేసారి ప్రధాన స్రవంతిలోకి రావడంతో ఝార్ఖండ్‌లో మావోయిస్టు పార్టీ నెట్‌వర్క్ పూర్తిగా బలహీనపడినట్లయింది. ఈ సందర్భంగా ఝార్ఖండ్ డీజీపీ మాట్లాడుతూ... రాష్ట్రంలో తీవ్రవాదాన్ని, నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు భద్రతా దళాలు సమష్టిగా, వ్యూహాత్మకంగా పనిచేస్తున్నాయని కొనియాడారు. హింసను వీడి వచ్చిన వీరందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పునరావాసం కల్పిస్తామని, సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇంకా అడవుల్లో అజ్ఞాతంలో కొనసాగుతున్న మిగిలిన మావోయిస్టులు కూడా తక్షణమే హింసా మార్గాన్ని విడనాడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వాడుకుంటూ ప్రధాన స్రవంతిలోకి రావాలని సీఆర్పీఎఫ్ ఐజీ సాకేత్ సింగ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## అసోం అసెంబ్లీలో ఆసక్తికర ఘటన..
## మమతా బెనర్జీకి అనుకూలంగా నినాదాలు

**మొదటిపేజీ తరువాయి -** ఎమ్మెల్యే అయిన షెర్మాన్ అలీ అహ్మద్, తన ప్రమాణ స్వీకారం పూర్తైన తర్వాత టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి మద్దతుగా నినాదాలు చేశారు. మాండియా నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన అహ్మద్, అసోం అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు టీఎంసీలో చేరారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అహ్మద్‌ను పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా 2021లో కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఆయన ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో రైజోర్ దళ్‌లో చేరి, మాండియా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్, రైజోర్ దళ్ మధ్య సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది. దీంతో అహ్మద్‌కు సీట్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో ఆయన మార్చి 21న టీఎంసీలో చేరి, మాండియా నుంచి పోటీ చేసి గెలుపొందారు. 'మమతా దీదీ జిందాబాద్' అని అసెంబ్లీలో చేసిన నినాదాలను ఎమ్మెల్యే అహ్మద్ సమర్థించుకున్నారు. చాలా పార్టీలు తనను నిరాకరించిన క్లిష్ట దశలో రాజకీయంగా అండగా నిలిచిన ఆమెకు బహిరంగంగా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. అసోంలో టీఎంసీని బలోపేతం చేస్తామని, నాగావ్ లోక్‌సభ ఉప ఎన్నికలో గట్టి అభ్యర్థిని పోటీలో నిలుపుతామని ఆయన తెలిపారు.

## 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!



**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వచ్చే సోమవారం వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

# రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..

**మొదటిపేజీ తరువాయి -** తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడపాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీనివల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుంటే నిస్సహాయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు బోనస్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం మద్దతు ధరకు కొనుగోళ్లు కూడా చేయలేకపోతే 60 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు, రాస్తారోకో జరగని రహదారి లేదన్న కేటీఆర్... ఇవాళ బూతులు తిడుతున్న రైతులే రేపు కాంగ్రెస్ సర్కారుకు వాతలు పెడతారని అన్నారు. అన్నదాతల చేతిలోనే ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, లేనిపక్షంలో చరిత్రలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ఒక 'రైతు ద్రోహి'గానే మిగిలిపోతారని హెచ్చరికలు చేశారు.

వార్త సంధ్య
vaartha sandhya
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065



# జూన్ 14న యూపిఎస్సీ -సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు**

**మే 31 లోపు సివిల్స్ ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 21( వార్త సంధ్య) :** జూన్ 14న యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపిఎస్సి -- సిఎస్ఎటి 2027 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని,ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు అందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల రూపాయలకు మించకూడదని తెలిపారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల దరఖాస్తులు ఆన్‌లైన్ https://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా మే 31 లోపు స్వీకరిస్తామని అన్నారు. యుపిఎస్సి (సిఎస్ఎటి -2027) శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష జూన్ 14న ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించబడు తుందని, ఇతర వివరాలకు ఆన్‌లైన్ ఇతర వివరాలకు www.cet.cgg.gov.in/tmreis వెబ్సైట్ లో, ఈ మెయిల్ ఎఅఈీవవీశీఏ directormsccctelangana@gmail.com ఫోన్ నెం. 040-23236112 లో పని దినాలలో సంప్రదించాలని పి.నరేష్ కుమార్ నాయుడు ఆ ప్రకటనలో తెలిపారు.

# టేకులపల్లి ఎంఈఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సెన్సెస్-2027 విధుల కేటాయింపులో అవకతవకలు**

**జూనియర్లకు సూపర్వైజర్ పోస్టులు..! సీనియర్లకు అన్యాయం**

**ప్రభుత్వ మార్గదర్శకాలు పక్కనపెట్టి విధుల కేటాయింపులా..?**

**మహిళా ఉపాధ్యాయులకు దూర ప్రాంతాల్లో డ్యూటీలపై ఆగ్రహం**

**జనగణన విధులతో పాఠశాలల నిర్వహణ దెబ్బతింటుందన్న ఉపాధ్యాయులు**

**10వ తరగతి ఫలితాలపై ప్రభావం పడే ప్రమాదమని హెచ్చరిక**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి ఎ. జగన్ సెన్సెస్-2027 విధుల కేటాయింపులో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించకుండా వ్యవహరించారని టీఎస్ యూటీఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఆరోపించింది. సీనియర్ ఉపాధ్యాయులను పక్కనపెట్టి జూనియర్లకు సూపర్వైజర్ బాధ్యతలు అప్పగించారని పేర్కొంది. కొన్ని పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులకు జనగణన విధులు కేటాయించడం వల్ల పాఠశాలల నిర్వహణ, పదో తరగతి ఫలితాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా ఉపాధ్యాయులకు దూర ప్రాంతాల్లో విధులు ఇవ్వడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. సెన్సెస్ విధుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి ఎంఈఓపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. వినతి పత్రం సమర్పించిన వారిలో హరికుమార్, టి. లక్ష్మణ్, బి. రాజు, కిషోర్ సింగ్, రాజయ్య, హాతీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలి

**యూత్ ఫెస్టివల్‌లో భాగంగా త్రీ ఇంక్లైన్‌లో రెజ్లింగ్ పోటీలు**

**ప్రతిభ కనబరిచిన బాల, బాలికలకు సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం**

**క్రీడారంగంలో ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**రెజ్లింగ్ పోటీల విజేతలకు పతకాలు అందజేసిన మేయర్ మూడ్ గణేష్**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూత్ ఫెస్టివల్‌లో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్ తెలంగాణ క్రీడా మైదానంలో కొనసాగుతున్న రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో బుధవారం వివిధ కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన బాల, బాలికలకు డిప్యూటీ మేయర్ లలిత, జిల్లా క్రీడాధికారి పరంధామ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు కలిసి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి కనబరిచి మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, క్రీడా రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ప్రవళిక, ఉపసర్పంచ్ పాల్తీయ లక్ష్మి, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# డీజే శబ్దానికి యువకుడు కుప్పకూలిన ఘటన కలకలం

**మెదడులో రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డకట్టిందని వైద్యుల నిర్ధారణ**

**వివాహ వేడుకల్లో అధిక శబ్దాలపై వైద్యుల హెచ్చరిక**

**విపరీతమైన శబ్దాల ఒత్తిడితో మెదడులో రక్తనాళాలు చిట్లినట్లు వైద్యుల నిర్ధారణ**

**పెళ్లి ఊరేగింపులో డ్యాన్స్ చేస్తుండగానే అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడు**

**ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్‌కు తరలింపు**





**ఖమ్మం జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో డీజే భారీ శబ్దాల కారణంగా ఓ యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగిన పెళ్లి వేడుకలో పాల్గొన్న యువకుడు డీజే సౌండ్‌కు ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తుండగా ఒక్కసారిగా తల పట్టుకుని కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా వైద్యులు ఈఈజీ, స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. డీజే హై డెసిబెల్ శబ్దాల ప్రభావంతో మెదడులోని రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డకట్టినట్లు గుర్తించినట్లు సమాచారం. పరిస్థితి విషమంగా ఉండటంతో యువకుడిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో డీజే భారీ శబ్దాల వల్ల కలిగే ప్రాణాంతక ప్రమాదాలపై మరోసారి చర్చ మొదలైంది. వివాహాలు, శోభాయాత్రలు, పండుగల సందర్భంగా అధిక శబ్దాలతో డీజేలు నిర్వహించడం యువత, చిన్నారులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# డీజే మోత... ప్రాణాలపై మోత !



**హై డెసిబెల్ సౌండ్స్‌తో యువత ఆరోగ్యం ప్రమాదంలో**

**డీజే బేస్ వైబ్రేషన్స్‌తో మెదడు, గుండెపై తీవ్ర ప్రభావం**

**వినోదం పేరుతో పెరుగుతున్న శబ్ద కాలుష్యం**

**పెళ్లిళ్లు, ఊరేగింపుల్లో డీజే మోతలకు బ్రేక్ పడేదెప్పుడు..?**

**చెవిటితనం నుంచి ప్రాణాపాయం వరకు డీజే సౌండ్స్ దుష్ప్రభావాలు**

**సుప్రీంకోర్టు నిబంధనలు ఉన్నా పట్టించుకోని నిర్వాహకులు**

**డీజే స్పీకర్ల దగ్గర డ్యాన్స్ చేస్తే ప్రాణాలకు ముప్పు**

**అంటున్న వైద్యులు**

**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** పెళ్లిళ్లు, శోభాయాత్రలు, రాజకీయ ర్యాలీలు, వినాయక నిమజ్జనాలు.. ఏ కార్యక్రమం జరిగినా ఇప్పుడు భారీ డీజే సౌండ్స్ తప్పనిసరిగా మారిపోయాయి. వినోదం పేరుతో ఏర్పాటు చేస్తున్న హై డెసిబెల్ డీజేలు యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో డీజే శబ్దాలకు యువకుడు కుప్పకూలిన ఘటన ఈ ప్రమాదాన్ని మరోసారి బయటపెట్టింది.

**డీజే సౌండ్ అంటే ఎంత ప్రమాదం..?**

సాధారణంగా మనిషి చెవి 60 నుంచి 70 డెసిబెల్స్ వరకు శబ్దాన్ని తట్టుకోగలదు. కానీ ప్రస్తుతం వివాహాలు, ఊరేగింపుల్లో వినిపిస్తున్న డీజే సౌండ్స్ 100 నుంచి 130 డెసిబెల్స్ వరకు ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయి శబ్దం చెవులపైనే కాకుండా మెదడు, గుండె, నరాల వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది.

**యువతలో పెరుగుతున్న ప్రమాదాలు..**

డీజే స్పీకర్ల దగ్గర గంటల తరబడి డ్యాన్స్ చేయడం వల్ల తాత్కాలికంగా వినికిడి సమస్యలు రావడం, చెవుల్లో గోగ్గోలు వినిపించడం, తలనొప్పి, మైకం, వాంతులు వంటి సమస్యలు సాధారణ మవుతున్నాయి. కొన్ని సందర్భా ల్లో హై బేస్ సౌండ్స్ కారణంగా గుండె వేగం పెరగడం, బీపీ అకస్మాత్తుగా పెరగడం, మెదడులో రక్తనాళాలపై ఒత్తిడి పెరగడం జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. తల్లాడ ఘటనలో కూడా డీజే శబ్దాల ఒత్తిడితో యువకుడి మెదడులో రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు గుర్తించినట్లు సమాచారం.




**చిన్నారులు, వృద్ధులకు మరింత ముప్పు...**

డీజే భారీ శబ్దాలు చిన్నపిల్లల చెవులపై తీవ్రమైన ప్రభావం చూపుతాయి. వృద్ధులు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి ఈ శబ్దాలు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక శబ్దం వల్ల భయం, ఆందోళన, నిద్రలేమి వంటి మానసిక సమస్యలు కూడా పెరుగుతున్నాయి.

**నిబంధనలు ఉన్నా అమలు ఎక్కడ..?**

రాత్రి 10 గంటల తర్వాత భారీ శబ్దాలతో డీజేలు నిర్వహించరాదని, శబ్ద పరిమితిని మించకూడదని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు), సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టం చేస్తున్నాయి. అయినప్పటికీ గ్రామాలు, పట్టణాల్లో ఈ నిబంధనలు బహిరంగంగానే ఉల్లంఘనకు గురవుతున్నాయి. పోలీసు, కాలుష్య నియంత్రణ శాఖల పర్యవేక్షణ కూడా చాలా చోట్ల కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు.

**వినోదం కావాలి.. ప్రాణ నష్టం కాదు :**

సామాజిక వేడుకల్లో ఆనందం అవసరమే కానీ అది ఇతరుల ఆరోగ్యానికి హాని కలిగించే స్థాయికి చేరకూడదని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువత డీజే స్పీకర్లకు అత్యంత దగ్గరగా డ్యాన్స్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అధిక శబ్దాల నుంచి దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. డీజే మోత క్షణిక ఆనందాన్ని ఇవ్వొచ్చు.. కానీ అదే నిర్లక్ష్యం ప్రాణాలపై మోతగా మారొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## నాగోల్‌లో కబడ్డీ - వాలీబాల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన

# ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి






**ఎల్బీనగర్ ప్రతినిధి, మే 21 (వార్త సంధ్య):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నాగోల్ జెడ్‌పీహెచ్ఎస్ మైదానంలో నిర్వహిస్తున్న బాలురు, బాలికల కబడ్డీ మరియు వాలీబాల్ సమ్మర్ క్యాంప్‌లో ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకొని క్రీడల్లో ఛాంపియన్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలను చంద్రశేఖర్ ఆజాద్, రంజిత్, బద్దం శ్రీధర్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్, కోచ్‌లు మరియు పలువురు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం 22న




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 (వార్తా సంధ్య ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 22న నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశం శుక్రవారం (22-05-2026) ఉదయం 10 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్ లో జరగనుంది. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల పురోగతి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శాఖల సిబ్బంది సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు లకు స్పెషల్ పాస్ట్ పోర్ట్ మేళా




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ,మే 21:** జర్నలిస్టుల కోసం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో వారం రోజులు పాటు ప్రత్యేక పాస్పోర్ట్ మేళాను నిర్వహిస్తున్నట్టు రీజినల్ పాస్పోర్ట్ ఆఫీసర్ స్నేహజ జొన్నలగడ్డ తెలిపారు. గురువారం నాడు ప్రత్యేకంగా పాస్పోర్ట్ మొబైల్ వాహనం ద్వారా జర్నలిస్టుల కోసం పాస్పోర్ట్ సేవలను స్నేహజ జొన్నలగడ్డ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రధాన పాస్పోర్టు కార్యాలయం, 5 పాస్పోర్ట్ సేవా కేంద్రాలు ,14 పోస్ట్ ఆఫీస్ పాస్పోర్టు కేంద్రాలు ఉన్నాయని స్నేహజ తెలిపారు. అన్ని డాక్యుమెంట్లు పూర్తి చేసిన వారికి సకాలంలోనే పాస్పోర్ట్ జారీ చేస్తున్నట్టు ఆమె వివరించారు. మొట్టమొదటిసారిగా మొబైల్ పాస్పోర్ట్ సేవ కేంద్రాన్ని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లోనే ప్రారంభించామని ఈ సేవలను వారం రోజులు పాటు కొనసాగిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు అరుణ అత్తలూరి, ఏ .రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్దెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ముత్యాల సత్తిబాబు ,వనం నాగరాజు, అశోక్ దయ్యాల, అమిత్ బట్టు ఈ ప్రత్యేక పాసు పోటు మేళా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రోజుకు 40 మంది చొప్పున దాదాపు 600 మందికి పాస్పోర్టును జారీ చేయించేందుకు కృషి చేస్తున్నట్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల ఈ సందర్భంగా వివరించారు . ఈ అవకాశాన్ని జర్నలిస్టులు వారి కుటుంబాలు సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు. జర్నలిస్టుల అభ్యర్థుల మేరకు ప్రత్యేక మొబైల్ వాహనంలో పాస్పోర్ట్ సేవలను ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేయడం పట్ల పాస్పోర్ట్ ప్రాంతీయ అధికారిని స్నేహజ జొన్నలగడ్డ ను ప్రెస్ క్లబ్ పాలకమండలి అభినందించింది.

# రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి

# గాంధీభవన్లో చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పించారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 21:** కాంగ్రెస్ పార్టీకి రాజీవ్ గాంధీ సేవలు అమూల్యం దేశ అభివృద్ధి కోసం ప్రాణ త్యాగం చేసిన మహానేత టెక్నాలజీ యువత అభివృద్ధికి పునాది వేసిన దురదృష్టి నాయకుడు ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల కోసం పనిచేస్తుంది ఆయనకు మనస్ఫూర్తిగా ఘన నివాళులు లైవ్ స్టార్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్ సయ్యద్ ఫసి హుస్సేన్ రాష్ట్ర కార్యదర్శి మరియు దాసరి ప్రసాద్ నాంపల్లి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహణ

**డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో నివాళులు - సేవా కార్యక్రమాలతో స్మరణ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21( వార్త సంధ్య ) :** భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి Rajiv Gandhi వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి దూరదృష్టితో పనిచేసిన నాయకుడని కొనియాడారు. యువతకు సాంకేతిక విప్లవాన్ని అందిం చిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, శాంతి, అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ సేవలను స్మరించు కుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులు ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.

"రాజీవ్ గాంధీ ఆశయాల సాధనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం"

"దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చూపిన మార్గం ఆదర్శనీయం"

అని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరని సందీప్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, చీఖ× నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ--ఈఏపీసెట్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన ముక్రమ్ అహ్మద్‌కు షబ్బీర్ అలీ అభినందనలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 ( వార్త సంధ్య ) :** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం సచివాలయంలోని తన కార్యాలయ ఛాంబర్‌లో కామారెడ్డికి చెందిన విద్యార్థి ముక్రమ్ అహ్మద్‌ను ఘనంగా అభినందించారు. టీజీ--ఈఏపీసెట్ (వ్యవసాయ ఁ ఫార్మసీ విభాగం)లో రాష్ట్ర స్థాయిలో ఓవరాల్ ప్రథమ ర్యాంకు సాధించిన ముక్రమ్ అహ్మద్ 150.17 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానం దక్కించుకోవడం పట్ల షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. టీఎంఆర్ఈఐఎస్‌కు చెందిన ముక్రమ్ అహ్మద్ ప్రతిభ, కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో ఉన్నత విద్యతో పాటు వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన ఇతర మైనార్టీ విద్యార్థుల ప్రతిభను కూడా షబ్బీర్ అలీ ప్రశంసించారు. అస్మా జుబిన్ దీఅ్జూ--2 విభాగంలో రాష్ట్ర ద్వితీయ ర్యాంకు, షారికా ముస్కాన్ దీఅ్జూ--2లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, హురాయా దిల్షాత్ పీజా--1లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, ఆయేషా సిద్ధిఖా దీఅ్జూ--1లో రాష్ట్ర తృతీయ ర్యాంకు, అఫియా తబ్బుస్సుమ్ దీఅ్జూ--1లో రాష్ట్ర నాల్గవ ర్యాంకు సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో ఇదే పట్టుదలతో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## కూకట్‌పల్లిలో రాజీవ్ గాంధీ వర్ధంతి నివాళులర్పించిన బండి రమేష్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కెపిహెచ్‌బి కాలనీ మలేషియా టౌన్‌షిప్ సర్కిల్, బాలనగర్ చౌరస్తాల్లోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలను కొనియాడారు. దేశంలో ఐటీ రంగం, సాంకేతిక సంస్కరణల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ గారేనని, నాటి ఆయన దూరదృష్టి వల్లే నేడు దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తుచేశారు. పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగిందని, రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోనే ప్రభుత్వం ఏర్పడుతుందని బండి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 ( వార్త సంధ్య ) :** కాటిపల్లి వెంకట రమణ రెడ్డి దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన హెచ్‌డీసీ (హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ) సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆసుపత్రి అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలకు ప్రధానంగా పేద ప్రజలే వస్తారని, వారికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. అత్యవసర పరిస్థితులు తప్ప రోగులను జిల్లా కేంద్రానికి పంపకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్య సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రస్తుతం ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## రూ.11.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

17 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేసిన పాయం

పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండ



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అశ్వాపురం మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,50,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సహాయం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, వేముల విజయ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్‌లో కొత్తగూడెం నాయకులకు కీలక పదవులు

సింగరేణి కార్మిక ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు

ఐఎండబ్ల్యుఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసిరెడ్డి సీతారామయ్య ఎన్నిక

జాయింట్ సెక్రటరీగా కొరిమి రాజ్‌కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా వంగ వెంకట్, జి. వీరస్వామి ఎంపిక



వాసిరెడ్డి సీతారామయ్య వర్కింగ్ ప్రెసిడెంట్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** ఒడిశా రాష్ట్రంలోని పూరీలో గురువారం ఘనంగా ప్రారంభమైన 14వ ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎండబ్ల్యుఎఫ్) మహాసభ రెండో రోజు సమావేశాలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. దేశంలోని వివిధ గనుల ప్రాంతాల నుండి హాజరైన కార్మిక ప్రతినిధులు, కార్మిక నాయకులు గనుల రంగ అభివృద్ధి, కార్మిక హక్కుల పరిరక్షణ, సంక్షేమ చర్యలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) చెందిన ప్రముఖ కార్మిక నాయకుడు వాసిరెడ్డి సీతారామయ్య ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎండబ్ల్యుఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. అలాగే కొరిమి రాజ్‌కుమార్ జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కాగా, వంగ వెంకట్, జి. వీరస్వామి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపికయ్యారు. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నాయకులు జాతీయ స్థాయి పదవులకు ఎన్నిక కావడం పట్ల సభలో పాల్గొన్న ప్రతినిధులు, కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికలు సింగరేణి కార్మిక ఉద్యమానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపును తీసుకువచ్చాయని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గనుల కార్మికుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమ పథకాల అమలు, కార్మిక హక్కుల సాధన కోసం సంఘటిత పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్మికుల ఐక్యతే ఉద్యమాలకు ప్రధాన బలమని పేర్కొంటూ భవిష్యత్‌లో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గనుల కార్మికుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ఈ మహాసభ కార్మిక ఉద్యమాలకు కొత్త దిశానిర్దేశం చేసిందని నాయకులు అభిప్రాయపడ్డారు.



వంగ వెంకట్ కౌన్సిల్ సభ్యులు



వీరస్వామి కౌన్సిల్ సభ్యులు

## రెవెన్యూ సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 21 ( వార్త సంధ్య ) :** ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ కేడర్‌లలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందికి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 38 ప్రకారం సీనియారిటీ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విక్టర్ పాల్గొన్నారు.కౌన్సెలింగ్‌లో భాగంగా నాయబ్ తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డింగ్ అసిస్టెంట్లకు సంబంధించిన స్థానాల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఓ వరప్రసాద్‌తో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి 'డిజిటల్' బూస్టర్!

ఇన్ఫ్లుయెన్సర్లు పర్యాటక ప్రమోషన్ తో పాటు

సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి

డ్రగ్స్, బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్‌పై యువతకు చైతన్యం కల్పించాలి

త్వరలో 'ప్రభాత భేరి' సామాజిక చైతన్య కార్యక్రమం

ఉత్తమ టూరిజం క్రియేటర్లకు అవార్డులు, ప్రోత్సాహకాలు

'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య)మే 21:** "పర్యాటక రంగం కేవలం విహార యాత్రలకే పరిమితం కాదు.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, యువతకు ఉపాధికి, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు శక్తివంతమైన సాధనం" అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. డిజిటల్ వేదికల ద్వారా తెలంగాణ ప్రకృతి అందాలు, చారిత్రక వైభవం, సంస్కృతి సంపదను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణను వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా బేగంపేట టూరిజం ప్లాజాలో నిర్వహించిన 'తెలంగాణ పర్యాటక క్రియేటర్ల సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇన్ఫ్లుయెన్సర్లు ఇచ్చిన సలహాలు సూచనలు స్వీకరించి పర్యాటక రంగాన్ని మరింత మెరుగుపరుస్తామని చెప్పుతునే.. పర్యాటక ప్రమోషన్ తో పాటు ప్రజల్లో ముఖ్యంగా యువతలో సామాజిక స్పృహ కలిగించడానికి కృషి చేయాలని దిశానిర్ధేశం చేశారు.

**పర్యాటకంతో ఉపాధి.. రాష్ట్రానికి ఆదాయం**

పర్యాటక ప్రాంతాల ప్రోత్సాహంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. పర్యాటక రంగం ద్వారా వచ్చే ఆదాయాన్ని వైద్య, ఆరోగ్య, విద్యా రంగాల బలోపేతానికి, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు."మన ప్రాంతాలను మనమే చూడకపోతే జీవితం సంపూర్ణం కాదు" అని పేర్కొన్న ఆయన.. తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఆర్థిక స్థోమత అడ్డంకి కాదన్నారు. అనవసర ఖర్చులను తగ్గించుకుని కుటుంబంతో కలిసి పర్యాటక ప్రాంతాల్లో గడపడం వల్ల మానసిక ప్రశాంతత, ఆనందం లభిస్తాయని సూచించారు. దేశ, విదేశీ పర్యాటకులతో పాటు స్వరాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణ పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత, కనీస వసతులు, ఆధునిక టెంట్ వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని తెలిపారు. వినియోగంలో లేని హరిత మోటళ్లు, పర్యాటక భూములను ఆదాయ వనరులుగా మార్చే దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు కేవలం పర్యాటక ప్రమోషన్‌కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు. యువత.. గంజాయికి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్‌కు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వీటితో మానసిక రుగ్మతకు గురై బంగారు భవిష్యత్తును కొల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక, మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు ఇన్ఫ్లు యెన్సర్లు తమ కంటెంట్ ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

**త్వరలో 'ప్రభాత భేరి'**

ప్రభుత్వం ప్రభాత భేరి అనే సరికొత్త సామాజిక చైతన్య కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించబోతుందని, లఘు చిత్రాలు, నాటికలు, రంగస్థల ప్రదర్శనలు, వివిధ కళా రూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యచరణను అమలు చేయబోతున్నామని ప్రకటించారు.

**తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటండి**

తెలంగాణ సంస్కృతి, వారసత్వం, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో క్రియేటర్లు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములయ్యే కంటెంట్ క్రియేటర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. తెలంగాణను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే టూరిజం క్రియేటర్లకు ప్రభుత్వం తరపున అవార్డులు, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని మంత్రి జూపల్లి ప్రకటించారు.

**నూతన మెటా ఖాతా ఆవిష్కరణ**

ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ నూతన మెటా ఖాతా, అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. తెలంగాణ చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, హస్తకళలు, చేనేత, కలంకారీ కళా వైభవాన్ని ప్రతిబింబించే 'టైమ్‌లెస్ తెలంగాణ' వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, ఎండీ గౌతమి, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెండింగ్ డీఏ, ఈఎస్ఐ సర్క్యులర్లు విడుదల చేయాలని డిమాండ్

వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న యర్రగాని కృష్ణయ్య

"నో వర్క్ - నో పెనాల్టీ" సర్క్యులర్ అమలు చేయాలని విజ్ఞప్తి ఎఐటియుసి డిమాండ్.....!



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రావాల్సిన పెరిగిన డీఏ, ఈఎస్ఐ సర్క్యులర్లను యాజమాన్యం తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సమస్యలను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరైంది కాదన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య విజ్ఞప్తి మేరకు సీఅండ్ఎండి అంగీకరించిన ఫిబ్రవరి 12 నాటి "నో వర్క్ – నో పెనాల్టీ" సర్క్యులర్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికులపై అన్యాయమైన చర్యలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండుతున్న ఎండల కారణంగా రోడ్లపై పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలువురు వడదెబ్బకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం వేళల్లో పనులు నిలిపివేసి, తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఇటీవల సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లలో నాణ్యత లోపించిందని ఆరోపిస్తూ, గతంలో మాదిరిగా నాణ్యమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎస్. భాస్కర్, సునీల్, సంపత్, గణేష్, మహేందర్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సంధ్యకు ఘన వీడ్కోలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేగళ్లలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సంధ్య గారికి గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ సంధ్య గారు లెప్రసీ విభాగంలో ఎన్నో సంవత్సరాలు అంకితభావంతో పనిచేస్తూ కుష్టు వ్యాధిగ్రస్తులకు విశేష సేవలు అందించారని కొనియాడారు. లెప్రసీ కేసుల గుర్తింపు, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాల నిర్వహణలో ఆమె పాత్ర ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, సహచర ఉద్యోగులు పాల్గొని సంధ్య గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జనగణన హౌస్ లిస్టింగ్‌లో ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి

డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేర్






**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** జనగణన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ బ్లాక్ (హెచ్ఎల్‌బి) ప్రక్రియలో ఖచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేర్ సూచించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, చార్జ్ ఆఫీసర్లు, హెచ్ఎల్‌బి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. హౌస్ లిస్టింగ్ సమయంలో గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, మౌలిక సదుపాయాల వివరాలు నమోదు చేసే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. సర్వేలో నమోదవుతున్న సాధారణ తప్పులను వెంటనే సరిచేసి డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, సీపీఓ సంజీవరావు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి నాణ్యమైన సమాచార సేకరణకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## వ్యవసాయ మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** లక్ష్మీదేవిపల్లి మండలంలోని కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు, అన్‌లోడింగ్, నిల్వ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న ట్రాక్టర్లు, లారీల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదాంల సామర్థ్యం, రవాణా ఏర్పాట్లు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని అధికారులు తెలిపారు. సుజాతనగర్...

## ఉపాధి హామీ పనులకు కార్మికుల హాజరు పెంచాలి

ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పాటించాలి

ప్రతి అర్హ కుటుంబానికి ఉపాధి కల్పించాలి

పనిస్థలాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశం

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 21 (వార్త సంధ్య) :** లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఎంఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. పనిస్థలంలో కార్మికులతో మాట్లాడి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనిస్థలాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నట్లు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది ఉపాధి పనులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. మాస్టర్ కార్డులు పరిశీలించిన కలెక్టర్, హాజరు వివరాలు సక్రమంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల అంజలి, డీఆర్డీఓ విద్యాచందన, తహసీల్దార్ శిరీష, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఘనంగా క్రీడా దినోత్సవం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన క్రీడా దినోత్సవం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 21:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు" కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా "క్రీడా దినోత్సవం"ను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు మరియు అధికార యంత్రాంగం పర్యవేక్షణలో జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయి.రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాలు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, యువత, క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని గచ్చిబౌలి జీఎంసీబీ స్టేడియం, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, జింఖానా గ్రౌండ్స్, సైక్లింగ్ వెలోడ్రోమ్ తదితర క్రీడా వేదికల్లో ఇంటర్ స్టేడియా కాంపిటీషన్స్ నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫెన్సింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, ఫుట్‌బాల్, చెస్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. సోనీ బాలాదేవి ఈ పోటీలను స్వయంగా పర్యవేక్షించారు. ఆమె వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలుసుకుని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అండ్ యూత్ వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. యువతతో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని వివిధ వర్గాల ప్రజల నుండి ఈ కార్యక్రమాలకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు, అన్ని వయస్సుల వారు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకునేలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొనే అవకాశాలను కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు రవితేజ, సుజాత, శ్రీనివాస్, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు రవికుమార్, రాజ్‌వీర్, నందకిషోర్, కన్నం మధు, పీఆర్‌వో కాలేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 21 :** కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం కీలక నిర్ణయంతీసుకుంది గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1 కోటి 11 లక్షల కార్మికులు నష్టపోయారు అందుకే మా ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించి ... చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది కార్మికులను నాలుగు కేటగిరీలుగా తీసుకున్నాం అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ గా కార్మికులను విభజించాం జోన్లను మూడు భాగాలుగా విభజించడం జరిగింది జోన్ 1 లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్ 2 లో మున్సిపాలిటీలు, జోన్ 3 లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీస వేతనం నిర్ణయించాం అన్ స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి 16 వేలకు పెంచాం సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ. 13,152 నుంచి రూ. 17 వేలకు పెంచాం స్కిల్డ్ కేటగిరీలో రూ. 13,772 నుంచి రూ. 18,500 కు పెంచాం హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు మేలు జరుగుతుంది ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలు జరుగుతుంది. కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు రాష్ట్ర ఆవిర్భావం తరువాత మొట్ట మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది మా ప్రభుత్వం బాధ్యతతో కార్మికుల ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గారు గుర్తొస్తారు ఆయన వారసుడిగా వివేక్ గారు కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది ఆ దిశగా యువత దృష్టి సారించాలి

# ఒత్తిడి తగ్గిస్తూ సృజనాత్మకత పెంచుతూ

**విద్యార్థుల భవిష్యత్‌కు రంగులద్దుతున్న టీచర్**

**చిత్రలేఖనంలో రాణిస్తున్న స్కూల్ టీచర్**

**విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీస్తున్న మాస్టారు**

**చిన్ననాటి నుంచే చిత్రకళలో ప్రతిభ**

**విద్యార్థులను చిత్రకారులుగా తీర్చిదిద్దుతున్న రవికుమార్**



నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలతో చాలామంది మానసిక ఒత్తిడికి గురవుతుంటారు. ఆ టెన్షన్ నుంచి బయటపడేందుకు యోగా, ధ్యానం చేయాలని వైద్య నిపుణులు సూచిస్తుంటారు. కానీ విద్యార్థుల్లో పెరుగుతున్న స్టడీ స్ట్రెస్‌కు ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చిత్రలేఖనాన్నే ఓ ఔషధంగా మార్చారు. డ్రాయింగ్ ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతూ ఒత్తిడిని దూరం చేస్తున్న ఆ గురువు పేరు రవికుమార్. శ్రీకాకుళం జిల్లా బుడితిలో విద్యార్థుల భవిష్యత్తుకు రంగులు అద్దుతున్న ఆ డ్రాయింగ్ టీచర్ గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.మొబైల్ ఫోన్‌తో రోజును ప్రారంభించే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా ఎమోజీలతో భావాలను వ్యక్తపరచడం ఇప్పుడు సాధారణమై పోయింది. కానీ ఆ క్రమంలో ఊహాశక్తికి రూపం ఇచ్చే చిత్రలేఖన కళను క్రమంగా మరచిపోతోంది. కానీ ఇందుకు భిన్నంగా తనలోని కళాకారుడిని నిరంతరం ప్రోత్సహించుకుంటూ ఎదుగుతున్నారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన రవికుమార్. తన ప్రతిభతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ చిత్రలేఖనంలో ఆదర్శ గురువుగా నిలుస్తున్నారు.హైస్కూల్ దశ నుంచే చిత్రకళ: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం బాలాజీనగర్‌కు చెందిన గొట్టిపల్లి రవికుమార్ రంగురంగుల హరివిల్లులా ఆకట్టుకునే చిత్రాలు వేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. హైస్కూల్ దశ నుంచే చిత్రకళలో పలు బహుమతులు సాధించిన రవికుమార్ ఎలాంటి గురువు లేకుండానే స్వయంకృషితో ఈ కళను అభ్యసించారు. డిగ్రీ అనంతరం టీటీసీ చేసి లోయర్, హయ్యర్ డ్రాయింగ్ పరీక్షల్లో అర్హత సాధించారు. బుడితిలోని జెడ్‌పీ హైస్కూల్‌లో 12 ఏళ్లుగా డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తూ విద్యార్థులను చిత్రకారులుగా తీర్చిదిద్దుతున్నారు. విశాఖపట్నంలో ప్రభుత్వం ఏటా నిర్వహించే టెక్నికల్ టీచర్స్ కోర్సులో కూడా రవికుమార్ శిక్షణ ఇస్తున్నారు. ఆయన వద్ద శిక్షణ పొందిన అనేక మంది ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిత్రలేఖన ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు.బుడితిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో చిత్రలేఖనంపై ఆసక్తి పెంచేందుకు రవికుమార్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఆయన వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలుస్తున్నారు. డ్రాయింగ్ వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతున్నాయని విద్యార్థులే చెబుతున్నారు.'బుడితి పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో పాటు డ్రాయింగ్‌లోనూ రాణించడానికి ప్రధాన కారణం రవికుమార్ టీచరే. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సరైన దిశలో నడిపిస్తున్నారు. డ్రాయింగ్ వల్ల పిల్లల్లో సృజనాత్మకత మెరుగుపడుతుంది.చదువుతో పాటు చిత్రలేఖనంపై అవగాహన పెంచుతూ ఆ రంగంలోనూ ఉన్నత స్థాయికి చేరుకునేలా విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్నారు రవికుమార్. కళను కేవలం హాబీగా కాకుండా భవిష్యత్తుకు బాటలు వేసే సాధనంగా మార్చుతున్నారు ఈ డ్రాయింగ్ టీచర్.

# తిరుమలలో భక్తుల రద్దీ

**బాట గంగమ్మ వరకు క్యూలైన్**

**మంత్రి ఆనం శ్రీవారి దర్శనం**

**హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు**



తిరుమలలో శ్రీవారి దర్శనానికి రెండో రోజూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు పూర్తిగా నిండిపోయి బాట గంగమ్మ ఆలయం వరకు భక్తులు బారులు తీరారు. సర్వదర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతుండటంతో శుక్రవారం ఉదయం 6 గంటల వరకు భక్తులెవరూ క్యూలైన్‌లోకి రావొద్దని టీటీడీ సూచించింది.శ్రీవారి దర్శనానికి రెండో రోజూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు పూర్తిగా భక్తులతో నిండిపోయి బాట గంగమ్మ ఆలయం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారి దర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతుండటంతో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు క్యూలైన్‌లోకి చేరుకోవాలని టీటీడీ ప్రకటించింది. దీంతో భక్తులు వెనుతిరిగి పీఏసీ సముదాయాలకు చేరుకుంటున్నారు.వసతి గదులకు బారులు: సీఆర్వో వద్ద వసతి గదుల కోసం భక్తులు బారులు తీరారు. కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించేందుకు అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. ప్రస్తుతం ఆక్టోపస్ భవనం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు.మంత్రి ఆనం శ్రీవారి దర్శనం: హిందూ ధర్మానికి, ఆచార వ్యవహారాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన మంత్రి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అన్ని వర్గాలకూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు.

# కంటైనర్‌లో చెలరేగిన మంటలు

**కాలి బూడిదైన 8 కొత్త కార్లు**

**ఎండలు మండిపోతున్న వేళ పెరుగుతున్న అగ్నిప్రమాదాలు**

**మెదక్ జిల్లా తూప్రాన్ శివారులో కంటైనర్‌లో చెలరేగిన మంటలు**

**దగ్ధమైన 8 కొత్త కార్లు**

**అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే**

అసలే వేసవి కాలం. వీటికి తోడు అగ్ని ప్రమాద ఘటనలు. ఎప్పుడు, ఎక్కడ నిప్పు రాజుకుంటుందో తెలియని పరిస్థితి. ఉన్నట్టుండి మంటలు చెలరేగి, భారీగా ఆస్తి నష్టం వాటిల్లుతోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టమూ సంభవిస్తోంది. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస ఘటనలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.మెదక్ జిల్లా తూప్రాన్ శివారులో కంటైనర్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో అందులో ఉన్న 8 కొత్త కార్లు దగ్ధమయ్యాయి. కంటైనర్ కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది."మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో జాతీయ రహదారి-44పైన ఒక ట్రక్ అగ్నిప్రమాదానికి గురైందని మాకు సమాచారం అందింది. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ట్రక్ నార్త్ నుంచి 8 కార్లు తీసుకుని కాకినాడ వైపుగా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎండ వేడిమి కారణంగా మంటలు చెలరేగినట్లుగా భావిస్తున్నాం. ఈ ఘటనలో 8 కార్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి.వేసవి కాలం నేపథ్యంలో అగ్నిప్రమాద నివారణ చర్యలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తద్వారా అగ్ని ప్రమాద ఘటనలను, వాటి వల్ల కలిగే ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో నిపుణుల సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ జాగ్రత్తలు పాటించడం మేలు :**

ఇళ్లలో, షాప్‌లలో అగ్నిమాపక పరికరాలు ఉంచాలి
వంట గ్యాస్ పైప్ లీక్ అవ్వకుండా చూడాలి
వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించుకోవాలి
సమ్మర్‌లో వాహనాలు ఎండల్లో నిలపకపోవడమే ఉత్తమం
ఇంజిన్ అధిక వేడిమికి గురైనప్పుడు కాసేపు వాహనాన్ని పక్కకు నిలపాలి
వెహికల్ ఫిల్టర్లను తరచూ మార్చుతూ ఉండాలి



కారు టైర్లలో గాలి తగినంత ఉండేవిధంగా చూసుకోవాలి
ఆయిల్ నింపే సమయంలో గాలి చెక్ చేసుకోవాలి
ఏసీ, గ్యాస్ వాహనాల్లో పైపులు లీక్ అవ్వకుండా చూసుకోవాలి
వాహనాల్లో హీటర్‌ను 30-60 సెకన్లు మాత్రమే ఉపయోగించడం ఉత్తమం.
ప్రతి వాహనంలో అగ్నిమాపక పరికరం ఉండేలా చూసుకోవడం మంచిది
మంటలు చెలరేగే సందర్భంలో వాటిని ఉపయోగించి అదుపులోకి తీసుకురావాలి
బైక్‌పై 2500 కి.మీ తిరిగిన తర్వాత ఒకసారి ఇంజిన్ ఆయిల్‌ను మార్చాలి
ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు 40 కిలోమీటర్లకు ఒకసారి ఆగి వెళ్లడం ఉత్తమం
వాహనాల్లో మండే పదార్థాలను తరలిస్తున్నప్పుడు అప్రమత్తత అవసరం

మంటలు రాగానే ఇలా చేయాలి : పైన వివరించిన జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఏదైనా కారణాల వల్ల మీ కారులో మంటలు చెలరేగినట్లయితే వెంటనే అప్రమత్తమవ్వాలి. కారు నుంచి దూరంగా జరగాలి. వెంటనే అగ్నిమాపకశాఖ వారికి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి. అత్యవసరమైతే స్థానికుల సాయం తీసుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాలి. కారులో అగ్నిమాపక యంత్రాన్ని ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకురాలి. పైన వివరించిన జాగ్రత్తలు పాటించడం ద్వారా వాహనాల్లో అగ్నిప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంటుంది.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారీ డేటా సెంటర్

**ఈ ఏడాదిలోనే ప్రారంభం!**

**మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు పునీత్ చందోక్**

**దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో శరవేగంగా ఈ భారీ డేటా సెంటర్ పనులు**

**హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే అధికంగా పెట్టుబడి**




అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్, హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్‌ను కొన్ని నెలల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో ఈ భారీ డేటా సెంటర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ ఓ ఈవెంట్‌లో వెల్లడించారు. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అజూర్ క్లౌడ్ సర్వీసెస్‌తోపాటు, కోపైలెట్ 365 ఏఐ అసిస్టెంట్లకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఇండియా ముందంజలో ఉంది. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ఇంటర్నెట్ సేవల వినియోగదారులున్నారు. స్కిల్స్ ఉన్నవారి లభ్యతా కూడా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది చివరిలో మైక్రోసాఫ్ట్ రూ.1.45 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్లాన్‌ను ప్రకటించింది. ఇందులో అధిక మొత్తం హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే పెట్టనుంది. ఇప్పటికే సంస్థకు పుణె, చెన్నై, ముంబయిలలో డేటా సెంటర్లు ఉన్నా, హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డేటా సెంటర్ల సముదాయం అన్నింటికన్నా అతి పెద్ద దానిగా నిలవనుంది.మేం ఎంతో ముందున్నాం : దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం నిబంధనల ప్రకారం వినియోగదారుల డేటాను స్థానిక సర్వర్లలోనే భద్రపరచడం అనివార్యం. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద భారీ డేటా సెంటర్ నిబంధనల అమలుకు ఎంతో కీలకం కానుంది. గూగుల్, అమెజాన్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతో ముందున్నామని పునీత్ చందోక్ ధీమా వ్యక్తం చేశారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న పలు కీలక ఏఐ ఫీచర్ల రూపకల్పనలో ఇండియన్ ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చందోక్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో 22,000 మందికి పైగా ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో ఆర్టిఫిషియల్ నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పారు. సరైన ప్రతిభావంతులను ఎంచుకోవడం ఐటీకీ సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే భారత్‌లో ఏఐ విప్లవానికి మైక్రోసాఫ్ట్ సారథ్యం వహిస్తుందని పునీత్ ఆశాభావం వ్యక్తం చేశారు.షాద్‌నగర్ పరిసరాల్లో : హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ (41 ఎకరాలు), మేకగూడ (22 ఎకరాలు) చందన్‌వెల్లిలో 53 ఎకరాల స్థలంలో మైక్రోసాఫ్ట్ సంస్థ తమ డేటా సెంటర్ల సముదాయాన్ని నిర్మిస్తోంది. సమీపంలోని కొత్తూర్, నందిగామ ప్రాంతాల్లో కూడా పలు స్థలాలు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఐటీ దిగ్గజాల అండ : దేశీయ ఐటీ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్‌తో పాటు కాగ్నిజెంట్ వంటి సంస్థలు మైక్రోసాఫ్ట్ ఏఐ సేవలను భారీ స్థాయిలో ఇప్పటికే వినియోగిస్తున్నాయి. ఈ సంస్థలు ఒక్కోటి దాదాపు 50,000 కు పైగా కోపైలెట్ లైసెన్సులను కొనుగోలు చేశాయి. దీంతో మౌలిక వసతుల అవసరం మరింతగా పెరిగింది.




# 161 కిలోమీటర్లు 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే

**2029 నాటికి పూర్తి!**

**ఓఆర్ఆర్ రహదారి పనులు ఐదు నుంచి 2 ప్యాకేజీలకు కుదింపు**

**161.518 కిలోమీటర్ల మేర ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వే**

**లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులు పూర్తి**



హైదరాబాద్ నగరంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు వెంటాడుతున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో రోడ్లను విస్తరించారు. గతంలోనే ఇన్నర్ రింగ్ రోడ్, ఆపై అవుటర్ రింగ్ రోడ్‌లను నిర్మించారు. దీని వల్ల చాలా వరకు నగంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గాయి. అయితే రాజధాని నగరం నానాటికీ విస్తరిస్తోంది. తాజాగా రీజినల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అడుగులు వేసింది. గత రెండేళ్లుగా ఊరిస్తూ వచ్చిన ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులపై ముందడుగు పడింది. 161 కిలోమీటర్లకి ఆరు వరుసల్లో రెండు ప్యాకేజీలుగా చేపట్టే పనులను ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్ ఇచ్చింది. జులై 7వ తేదీలోపు బిడ్‌లు దాఖలు చేయాల్సి ఉంటుందని తెలిపింది. బిడ్‌లు తెరిచి టెండర్ ఖరారు చేసిన అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఎలాంటి అడ్డంకులు లేకపోతే 2029 నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.ప్రాంతీయ వలయ రహదారి - ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఆ రహదారి పనులను ఐదు నుంచి 2 ప్యాకేజీలకు కుదించి టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రీజినల్ ఎక్స్‌ప్రెస్‌వేని రూ.9,362.4 కోట్లతో సివిల్ పనులు అభివృద్ధి చేయనుంది. ప్యాకేజీ-1లో సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. ప్యాకేజీ-1 అంచనా వ్యయం రూ.4,918.71 కోట్లుగా నిర్ణయించారు. ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి జులై 7వ వరకు బిడ్‌లను సమర్పించేందుకు గడువు : యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి వరకు 78 కిలోమీటర్ల మేర పనులు చేపడతారు. రూ.4, 443 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ - ఎన్‌హెచ్ఏఐ రెండు ప్యాకేజీలకు విడివిడిగా టెండర్లు ఆహ్వానించింది. జులై 7వ తేదీ ఉదయం 11 గంటలలోపు బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించేందుకు గడువు విధించింది. జులై 8న సాంకేతిక బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్- డాట్ లేదా హైబ్రిడ్ యాన్యుటీ ప్రాతిపదికన పనులు చేపట్టాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది. బిడ్‌లు తెరిచి టెండర్ ఖరారు చేసిన అనంతరం లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ అందిన మూడేళ్లలో పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు డాక్యుమెంటేషన్‌ని అప్‌లోడ్ చేసింది. ఎలాంటి అడ్డంకులు లేకపోతే 2029 నాటికి ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం అందుబాటులోకి వచ్చే అవకాశంఉంది.రెండు ప్యాకేజీలకు కుదిస్తూ నిర్ణయంల : గతేడాది నవంబరు చివరి వారంలో రెండోసారి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులను ఐదు ప్యాకేజీలుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచింది. అయితే టెండర్ల ప్రక్రియకు కావాల్సిన డాక్యుమెంటేషన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయకపోవడంతో ఒక్క బిడ్ దాఖలు కాలేదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పనులను రెండు ప్యాకేజీలకు కుదిస్తూ నిర్ణయం తీసుకుంది. అదే నెలలో ఈ రహదారికి 'ఎన్‌హెచ్-161ూూూ' నంబర్‌ను కేటాయి ంచింది. ప్యాకేజీ-1 పరిధిలో 927 హెక్టార్లు, ప్యాకేజీ-2లో 886 హెక్టార్లమేర భూసేకరణ చేశారు. 70 శాతానికిపైగా భూసేకరణకు అవార్డులు ప్రకటించారు. మిగతావి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. బీ భాగం రహదారి పనుల్లో 44 పెద్దవంతెనలు, 127 చిన్న వంతెనలు, 4 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 44 అండర్‌పాసులు, 1,262 కల్వర్టులు, 9 టోల్‌ప్లాజాలు ఉంటాయి. ఆ రహదారి మొత్తం 9 ప్రాంతాల్లో ఎన్‌హెచ్, ఎస్‌హెచ్ రహదారులతో అనుసంధానం కానుంది.

## బీరు బాటిల్‌లో కండోమ్ ప్యాకెట్.. మందుబాబు షాక్!

సిద్దిపేట జిల్లాలో సంఘటన

కింగ్‌ఫిషర్ బీరు బాటిల్‌లో కనిపించిన కండోమ్ ప్యాకెట్

వైన్ షాపు ఎదుట బాధితుడి ఆందోళన.. సిబ్బందితో వాగ్వాదం

రంగంలోకి దిగిన ఎక్సైజ్ శాఖ.. దర్యాప్తు ప్రారంభం

బీర్ బాటిళ్లలో పురుగులు, బల్లులు రావడం గురించి విన్నాం. కానీ, ఏకంగా సీల్ చేసిన బీరు బాటిల్‌లోనే కండోమ్ ప్యాకెట్ రావడం సిద్దిపేట జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో బీరు ప్రియులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లిలోని లక్ష్మీ నరసింహ వైన్ షాపులో ఓ వ్యక్తి కింగ్‌ఫిషర్ లైట్ బీర్లు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి కొన్ని బీర్లు తాగిన తర్వాత, సీల్ తీయని మరో బాటిల్‌ను చూడగా అందులో కండోమ్ ప్యాకెట్ కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఆ బాటిల్‌ను తీసుకుని వైన్ షాపు వద్దకు వెళ్లి సిబ్బందిని నిలదీశాడు. అయితే, అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో అతడు మరింత ఆగ్రహానికి లోనయ్యాడు.ఈ వ్యవహారంపై బాధితుడు వెంటనే స్థానిక ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. వైన్ షాపునకు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. అసలు సీల్డ్ బాటిల్‌లోకి కండోమ్ ప్యాకెట్ ఎలా వచ్చిందని దర్యాప్తు చేస్తున్నారు. ఇది తయారీ సమయంలో జరిగిన లోపమా? లేక ఎవరైనా కావాలనే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారా? అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..



రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలన ుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

## ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

## జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూా, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

## ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం



ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

## పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

## ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

# ఐటీ, ఫైనాన్షియల్ షేర్ల ఒత్తిడి.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



## స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## ప్రధాన సూచీలు బలహీనపడినా లాభపడిన స్మాల్‌క్యాప్స్

## రియల్టీ, సిమెంట్ రంగాలకు కొనుగోళ్ల మద్దతు

## ఆర్బీఐ పాలసీ, అంతర్జాతీయ పరిణామాలపై ఇన్వెస్టర్ల దృష్టి

భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 135.03 పాయింట్లు నష్టపోయి 75,183.36 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కేవలం 4.3 పాయింట్లు క్షీణించి 23,654.7 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధాన నష్టాల్లో నిలిచాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.04 శాతం నష్టపోగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.63 శాతం లాభపడి మెరుగైన ప్రదర్శన కనబరిచింది. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, ఐటీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు అత్యధికంగా క్షీణించాయి. మరోవైపు, రియల్టీ, సిమెంట్ రంగాలు మార్కెట్‌ను అధిగమించి రాణించాయి. ముఖ్యంగా నిఫ్టీ సిమెంట్ ఇండెక్స్ 2 శాతానికి పైగా లాభపడటం గమనార్హం. టెక్నికల్ అవుట్‌లుక్‌పై విశ్లేషకులు స్పందిస్తూ, నిఫ్టీకి 23,700, ఆ తర్వాత 23,800 వద్ద తక్షణ నిరోధం ఎదురవుతోందని తెలిపారు. ఈ స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. దిగువన, 23,500-23,600 స్థాయిలు కీలక మద్దతు జోన్‌గా కొనసాగుతాయని, దాని కింద 23,300 వద్ద బలమైన మద్దతు ఉందని నిపుణులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మార్కెట్ గమనాన్ని ఆర్బీఐ జూన్ పాలసీ నిర్ణయం, అమెరికా-ఇరాన్ చర్చల పురోగతి, కీలక వృద్ధి గణాంకాలు, రూపాయి స్థిరత్వం వంటి అంశాలు నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. రూపాయి విలువ 96.15 వద్దకు బలపడి కోలుకుంది. ఇండియా విక్స్ (ఎశీఢ్రీఫ్అఢ్రీఊఎ ×అవవ×) 3.5 శాతం తగ్గి 17.80 స్థాయికి చేరడం బుల్స్‌కు కొంత ఊరటనిచ్చే అంశం.

# ఇరాన్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన

## నేనే లేకుంటే టెహ్రాన్ చేతిలో ప్రపంచం ముక్కలయ్యేదని వెల్లడి..



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో అంతర్జాతీయ రాజకీయాలను మరోసారి వేడెక్కించారు. ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో మారియా బార్టిరోమో నిర్వహించే 'మార్నింగ్స్ విత్ మారియా' షోలో పాల్గొన్న ఆయన.. ఇరాన్‌తో నెలకొన్న యుద్ధ వాతావరణం దాదాపుగా ముగింపు దశకు చేరుకుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సంక్షోభంపై యాంకర్ పదేపదే ప్రశ్నించినప్పటికీ, ట్రంప్ చాలా ఆత్మవిశ్వాసంతో సమాధానమిస్తూ, బహుశా ఈ పోరాటం ముగిసిందనే తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకవేళ తాను ఈ యుద్ధాన్ని ముందే ప్రారంభించి ఉండకపోతే.. ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను సమకూర్చుకుని ఉండేదని, అప్పుడు ప్రపంచమంతా వారి ముందు తలవంచాల్సి వచ్చేదని ఆయన విశ్లేషించారు. ఇప్పుడు తాము తప్పుకున్నా కూడా ఇరాన్ మళ్లీ తన పునాదులను నిర్మించుకోవడానికి కనీసం రెండు దశాబ్దాల సమయం పడుతుందని, అయితే తమ పని ఇంకా పూర్తి కాలేదని ఆయన సంకేతాలిచ్చారు. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం అమెరికాతో ఒక ఒప్పందాన్ని (డీల్) కుదుర్చుకోవడానికి తీవ్ర ఆసక్తిని ప్రదర్శిస్తోందని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌లో రాడికల్ శక్తులను పూర్తిగా ఏరివేశామని, అధికార మార్పిడి కూడా జరిగిందని, కాబట్టి ఇకపై ఎలాంటి సమస్యలు ఉండబోవని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏబీసీ న్యూస్ ప్రతినిధి జోనాథన్ కార్ల్‌తో మాట్లాడుతూ.. ప్రస్తుతం అమల్లో ఉన్న సీజ్‌ఫైర్‌ను (యుద్ధ విరామాన్ని) పొడిగించాల్సిన అవసరం లేదని, ఎందుకంటే త్వరలోనే ఒక శాశ్వత పరిష్కారం లేదా ఒప్పందం కుదురుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ తాను గనుక దేశాధ్యక్షుడిగా లేకపోయి ఉంటే.. ఈ పాటికే ప్రపంచం ముక్కలయ్యేదని ట్రంప్ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. మళ్లీ టారిఫ్ బాదుడు మొదలు పెట్టిన ట్రంప్.. ఇరాన్‌తో పాటు చైనా అంతు కూడా చూస్తామని సంచలన ప్రకటన.. మళ్లీ టారిఫ్ బాదుడు మొదలు పెట్టిన ట్రంప్.. ఇరాన్‌తో పాటు చైనా అంతు కూడా చూస్తామని సంచలన ప్రకటన.. మరోవైపు క్షేత్రస్థాయిలో అమెరికా సైన్యం తన పట్టును మరింత బిగిస్తోంది. ఇరాన్ తీర ప్రాంతంలోని పోర్టులను అమెరికా సెంట్రల్ కమాండ్ సంపూర్ణంగా దిగ్బంధించినట్లు ప్రకటించింది. హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను పూర్తిగా అడ్డుకోవడం ద్వారా, ఆ ప్రాంతంలో తమ సైనిక, నౌకాదళ ఆధిపత్యాన్ని చాటుకున్నట్లు సెంట్ కామ్ అధినేత బ్రాడ్ కూపర్ వెల్లడించారు. కేవలం 36 గంటల వ్యవధిలోనే ఇరాన్ రేవుల నుండి వెళ్లే, లోపలికి వచ్చే వాణిజ్యాన్ని అమెరికా మిలిటరీ స్తంభింపజేసింది. ఈ ఆపరేషన్ కోసం అమెరికాకు చెందిన అత్యాధునిక నేవీ గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్లను రంగంలోకి దించారు. ఒక్కో డెస్ట్రాయర్ నౌకలో సుమారు 300 మంది సుశిక్షితులైన నావికులు ఉండి, ఏ క్షణమైనా శత్రువుపై విరుచుకుపడే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారు. అయితే, ఈ విషయంలో అమెరికాకు తన చిరకాల మిత్రదేశాల నుండి ఊహించని ప్రతిఘటన ఎదురవుతోంది. ఇరాన్ పోర్టులను బ్లాక్ చేయాలన్న ట్రంప్ పిలుపును బ్రిటన్, ఫ్రాన్స్ వంటి నాటో దేశాలు తిరస్కరించాయి. ఈ ఘర్షణలో భాగస్వాములు కావడం తమకు ఇష్టం లేదని, బలవంతంగా తమను యుద్ధంలోకి ఈడ్చవద్దని ఆ దేశాలు స్పష్టం చేశాయి. ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు హార్ముజ్ జలసంధి గుండానే జరుగుతుంది కాబట్టి, ఆ మార్గాన్ని తెరిపించడానికి మాత్రమే తాము సహకరిస్తామని, అంతకుమించి ఇరాన్‌పై సైనిక చర్యలకు తాము సిద్ధంగా లేమని అవి తేల్చిచెప్పాయి. ఈ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మిత్రదేశాలు సహకరించకపోతే తాము నాటో కూటమి నుండి వైదొలుగుతామని బెదిరించడం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీసింది. రాబోయే రెండు రోజుల్లో ట్రంప్ తీసుకోబోయే నిర్ణయాలు ఇరాన్ భవిష్యత్తును, ప్రపంచ భద్రతను నిర్దేశించనున్నాయి.

# రూ. 12 వేల కోట్ల సామ్రాజ్యం

## ఒక్క తప్పుతో రాత్రికి రాత్రే కుప్పకూలి 74 రూపాయలకు అమ్మకం..



బిలియన్ డాలర్ల సామ్రాజ్యాన్ని నిర్మించడం ఒక ఎత్తు అయితే, దానిని నైతిక విలువలతో నిలబెట్టుకోవడం మరొక ఎత్తు. పద్మశ్రీ పురస్కార గ్రహీత బి.ఆర్.శెట్టి జీవిత ప్రయాణం కూడా అలాంటిదే. సున్నా నుండి మొదలై వేల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించి, మళ్ళీ అనిశ్చితిలోకి పడిపోయిన ఆయన కథ కార్పొరేట్ ప్రపంచంలో ఒక హెచ్చరికగా నిలుస్తుంది. దాదాపు 12 వేల కోట్ల రూపాయల విలువైన సామ్రాజ్యం కేవలం కొద్ది నెలల్లోనే కుప్పకూలడం, చివరకు దానిలో కొన్ని భాగాలను కేవలం 74 రూపాయలకే విక్రయించాల్సి రావడం ఊహకందని విషయం. పద్మశ్రీ పురస్కార గ్రహీతగా, ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా వెలిగిన , నేడు న్యాయపోరాటాలు, ఆస్తుల స్తంభన వంటి తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ అసాధారణ ప్రయాణం 1942లో ఉడుపిలో ప్రారంభమైంది. 1942 ఆగస్టు 1న ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శెట్టి.. మణిపాల్ విశ్వవిద్యాలయం నుండి ఫార్మసీ పట్టా పొందిన తర్వాత ఆర్థిక అవసరాల రీత్యా 1973లో అరబ్ దేశాలకు పయనమయ్యారు. ఆ సమయంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పయనిస్తోంది. అక్కడ అడుగుపెట్టిన ఆయన, దేశంలోనే మొట్టమొదటి మెడికల్ రిప్రజెంటేటివ్‌గా తన వృత్తిని ప్రారంభించి.. మారుమూల ప్రాంతాలకు కూడా మందులను చేరవేసేవారు. 1975లో తన భార్య డాక్టర్ చంద్రకుమారి శెట్టి సహాయంతో "న్యూ మెడికల్ సెంటర్" అనే చిన్న క్లినిక్‌ను ప్రారంభించినప్పుడు, అది ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సంస్థగా ఎదుగుతుందని ఎవరూ ఊహించలేదు. క్రమంగా శెట్టి తన వ్యాపార పరిధిని పెంచుకుంటూ పోయారు. కేవలం వైద్య రంగంలోనే కాకుండా, ప్రవాస భారతీయుల కోసం 'యూఏఈ ఎక్స్ఛేంజ్' ద్వారా ఆర్థిక సేవలను, 'నియోఫార్మా' ద్వారా ఔషధ తయారీని ప్రారంభించి ఒక బహుముఖ సామ్రాజ్యాన్ని సృష్టించారు. 2012లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదైన తొలి యూఏఈ ఆరోగ్య సంస్థగా నిలిచినప్పుడు శెట్టి కీర్తి శిఖరాగ్రానికి చేరింది. సుమారు 4 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో, బుర్జ్ ఖలీఫాలో విలాసవంతమైన ఆస్తులతో ఆయన ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరిగా నిలిచారు. అయితే, ఈ వెలుగుల వెనుక అప్పుల చీకటి నిశ్శబ్దంగా పేరుకుపోతోందని ఎవరూ గమనించలేదు. 2019 డిసెంబర్‌లో 'మడ్డీ వాటర్స్ రీసెర్చ్' వెలువరించిన ఒక నివేదిక ఈ సామ్రాజ్యం పునాదులను కదిలించింది. ఎన్ఎంసీ హెల్త్ తన ఖాతా పుస్తకాలలో నగదు నిల్వలను తప్పుగా చూపించిందని, పెట్టుబడిదారులకు తెలియకుండా భారీగా అప్పులు చేసిందని ఆ నివేదిక సంచలన ఆరోపణలు చేసింది. దర్యాప్తులో దాదాపు 4 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 33 వేల కోట్లు) అప్పును సంస్థ దాచిపెట్టినట్లు వెల్లడైంది. మోసపూరిత పత్రాలు, అనధికార రుణాలు బయటపడటంతో కంపెనీ షేర్లు కుప్పకూలాయి. 2020లో శెట్టి తన పదవులకు రాజీనామా చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆ తర్వాత పరిస్థితులు మరింత విషమించాయి. యూకే హైకోర్టు ఎన్ఎంసీని తన ఆధీనంలోకి తీసుకోగా.. అబుదాబి కమర్షియల్ బ్యాంక్ వంటి అనేక బ్యాంకులు వేల కోట్ల నష్టాలను చవిచూశాయి. ఆయన నిర్మించిన ఫినాబ్లర్ వంటి హోల్డింగ్ కంపెనీని అత్యంత తక్కువ ధరకు (కేవలం ఒక డాలర్ వంటి నామమాత్రపు విలువకు) విక్రయించాల్సి వచ్చింది. శెట్టి వ్యక్తిగత ఆస్తులు స్తంభించిపోయాయి. ఆయనపై అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తులు మొదలయ్యాయి. ఇటీవల 2025 అక్టోబర్‌లో దుబాయ్ కోర్టు ఇచ్చిన తీర్పు దీనికి పరాకాష్టగా నిలిచింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు సుమారు 46 మిలియన్ డాలర్లు తిరిగి చెల్లించాలని కోర్టు ఆయనను ఆదేశించింది. ప్రస్తుతం 2026 నాటికి కూడా శెట్టి న్యాయపోరాటాల్లోనే చిక్కుకుని ఉన్నారు. నిన్నటి వరకు వేల కోట్లకు అధిపతిగా ఉన్న వ్యక్తి, నేడు తన ఉనికిని కాపాడుకోవడానికి న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి రావడం విధి వైచిత్రి. నేడు ఎన్ఎంసి హెల్త్ పనిచేస్తున్నప్పటికీ, దాని సృష్టికర్త మాత్రం తన స్వంత సామ్రాజ్యం నుండి దూరమై న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా కష్టపడి నిర్మించిన ఒక సామ్రాజ్యం వ్యాపారంలో పారదర్శకత, పాలన లోపిస్తే పేకమేడలా కూలిపోతుందని బి.ఆర్. శెట్టి కథ మనకు గుర్తుచేస్తుంది. ఇది కేవలం ఒక వ్యక్తి పతనం కాదు, ఒక వ్యవస్థలోని నైతిక వైఫల్యానికి సాక్ష్యం.

## ఈ చిన్న దేశం కొంటున్న బంగారం చూస్తే కళ్లు చెదరాల్సిందే!



ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా పెను మార్పులకు కారణమవుతున్నాయి. యుద్ధ భయం వల్ల పెట్టుబడిదారులు, దేశాల కేంద్ర బ్యాంకులు సురక్షితమైన ఆస్తిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని దేశాలు తమ బంగారం నిల్వలు పెంచుకోవడంలో భారత్ , చైనా వంటి దిగ్గజాలను కూడా వెనక్కి నెట్టడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలాండ్ అద్భుతమైన కొనుగోళ్లుఫిబ్రవరి 2026 నాటి గణాంకాల ప్రకారం, ప్రపంచంలోనే అత్యధికంగా బంగారాన్ని కొనుగోలు చేసిన దేశంగా పోలాండ్ నిలిచింది. కేవలం ఒక్క నెలలోనే ఈ దేశం ఏకంగా 20 టన్నుల బంగారాన్ని తన ఖాతాలో వేసుకుంది. దీంతో పోలాండ్ మొత్తం సువర్ణ నిల్వలు 570 టన్నులకు చేరుకున్నాయి. గత ఏడాది కాలంలో పోలాండ్ మొత్తం 102 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసి, ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. ఉజ్బెకిస్థాన్ కూడా రేసులో..పోలాండ్ తర్వాత ఉజ్బెకిస్థాన్ కూడా తన బంగారు నిల్వలను భారీగా పెంచుకుంటోంది. ఫిబ్రవరి నెలలో ఈ దేశం 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీనివల్ల ఆ దేశ మొత్తం నిల్వలు 407 టన్నులకు పెరిగాయి. యుద్ధ కాలంలో కరెన్సీ విలువ పడిపోకుండా ఉండేందుకు ఈ దేశాలు అనుసరిస్తున్న వ్యూహం ఇది. భారత్ , చైనా పరిస్థితి ఏమిటిప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన చైనా, భారత్ కూడా తమ బంగారు నిల్వలు పటిష్టం చేసుకుంటున్నాయి..భారత్: గత నెలలో భారత్ సుమారు 0.2 టన్నుల బంగారాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. ప్రస్తుతం భారత మొత్తం బంగారు నిల్వలు 880 టన్నులుగా ఉన్నాయి. చైనా: చైనా తన దూకుడును కొనసాగిస్తూ గతేడాది ఏకంగా 225 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ప్రస్తుతం చైనా వద్ద అత్యధికంగా 2305 టన్నుల నిల్వలు ఉన్నాయి. దేశాలు ఎందుకు బంగారం కొంటున్నాయి? యుద్ధం లేదా ఆర్థిక మాంద్యం వంటి పరిస్థితులు వచ్చినప్పుడు డాలర్ విలువ లేదా దేశీయ కరెన్సీ విలువలో అస్థిరత ఏర్పడుతుంది. అటువంటి సమయంలో బంగారం మాత్రమే అత్యంత నమ్మకమైన సంపదగా ఉంటుంది. అందుకే సెంట్రల్ బ్యాంకులు తమ ఆస్తులను వైవిధ్యీకరించడానికి , ఆర్థిక భద్రత కోసం భారీగా బంగారాన్ని నిల్వ చేస్తున్నాయి. ప్రపంచ దేశాల మధ్య ఇప్పుడు బంగారు నిల్వలు (స్త్రశీశ్రీస తీవంవతీజవం) పెంచుకోవడంలో ఒక నిశ్శబ్ద పోటీ నడుస్తోంది. పోలాండ్ వంటి చిన్న దేశాలు దిగ్గజాలను మించి కొనుగోళ్లు చేయడం చూస్తుంటే.. భవిష్యత్తులో ఆర్థిక ఆధిపత్యం కోసం బంగారం ఒక కీలక ఆయుధంగా మారబోతోందని స్పష్టమవుతోంది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరిన్ని రికార్డులను సృష్టించడం ఖాయం!

## మీకు పన్ను లేకపోయినా ఐటీ రిటర్న్స్ దాఖలు చేయండి

### లేదంటే ఆ నష్టాలు తప్పవు!




సాధారణంగా పన్ను పరిమితి లోపు ఆదాయం ఉన్నవారు లేదా పన్ను చెల్లించాల్సిన అవసరం లేనివారు "నేను ఐటీఆర్ ఎందుకు ఫైల్ చేయాలి?" అని అనుకుంటారు. కానీ, ఆర్థిక సంవత్సరం 2025-26లో పన్ను సున్నా అయినప్పటికీ ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ చేయడం వల్ల మీరు ఊహించని లాభాలు ఉంటాయి. అసెస్‌మెంట్ ఇయర్ 2026-27 ఫైలింగ్ సీజన్ దగ్గరపడుతున్న వేళ, నిల్ రిటర్న్స్ దాఖలు చేయడం ఎందుకు మంచిదో ఇప్పుడు చూద్దాం. 1. టీడీఎస్ రీఫండ్ పొందడానికి ఏకైక మార్గంమీరు పన్ను పరిమితి లోపే సంపాదిస్తున్నా, కొన్నిసార్లు మీ ఆదాయం నుంచి ముందే పన్ను కట్ అవుతుంది . ఉదాహరణకు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ, ఫ్రీలాన్స్ ఆదాయం లేదా డివిడెండ్లపై టీడీఎస్ కోత పడవచ్చు. ఈ డబ్బును ప్రభుత్వం నుంచి తిరిగి పొందాలంటే , మీరు కచ్చితంగా ఐటీఆర్ ఫైల్ చేయాలి. ఐటీఆర్ దాఖలు చేయకపోతే, ఆ రీఫండ్ సొమ్ము మీకు అందదు. కాబట్టి, మీ సొమ్ము మీరు వెనక్కి తెచ్చుకోవడానికి నిల్ రిటర్న్ ఒక సాధనం. 2. లోన్లు, క్రెడిట్ కార్డుల కోసం బలమైన ఆధారంమీరు భవిష్యత్తులో హోమ్ లోన్, పర్సనల్ లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసినప్పుడు, బ్యాంకులు గత 2-3 ఏళ్ల ఐటీఆర్ పత్రాలను అడుగుతాయి. ముఖ్యంగా ఫ్రీలాన్సర్లు లేదా స్థిరమైన ఉద్యోగం లేని వారికి ఐటీఆర్ అనేది ఒక నమ్మకమైన ఆదాయ ధృవీకరణ పత్రంగా పనిచేస్తుంది. మీరు క్రమం తప్పకుండా ఐటీఆర్ ఫైల్ చేస్తున్నారంటే, మీరు ఆర్థికంగా క్రమశిక్షణతో ఉన్నారని, పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని బ్యాంకులకు నమ్మకం కలుగుతుంది. ఇది మీ లోన్ అప్రూవల్ అవకాశాలను పెంచుతుంది. 3. విదేశీ వీసా దరఖాస్తు సులభమవుతుందిఅమెరికా, కెనడా, యూకే వంటి దేశాలకు వీసా కోసం దరఖాస్తు చేసినప్పుడు, వారు గత 3 నుండి 5 ఏళ్ల ఐటీఆర్ రికార్డులను అడుగుతారు. మీరు పన్ను చెల్లించకపోయినా, క్రమం తప్పకుండా రిటర్న్స్ ఫైల్ చేయడం వల్ల మీ ఆర్థిక స్థిరత్వం అధికారులకు అర్థమవుతుంది. మీరు చదువు కోసం లేదా ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లాలనుకున్నప్పుడు, ఈ డాక్యుమెంట్లు మీ అప్లికేషన్‌ను మరింత బలోపేతం చేస్తాయి. ఎలా ఫైల్ చేయాలిపన్ను లేని వారు ఐటీఆర్ ఫైల్ చేయడం ఇప్పుడు చాలా సులభం. ఆదాయపు పన్ను శాఖ అధికారిక పోర్టల్‌లోకి వెళ్లి ' ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. దీని కోసం ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. మీ దగ్గర ఫామ్-16 లేకపోయినా, మీ ఆదాయ వివరాలను స్వయంగా నమోదు చేసి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ అనేది కేవలం పన్ను చెల్లించే వారి కోసమే కాదు.. అది మన ఆర్థిక రికార్డును పటిష్టంగా ఉంచుకోవడానికి ఒక మార్గం. సున్నా పన్ను ఉన్నప్పుడు ఐటీఆర్ ఫైల్ చేయడం అంటే మన ఆర్థిక భవిష్యత్తు కోసం ఒక అడుగు ముందుకేయడమే. ఇది కేవలం పన్ను బాధ్యత కాదు, ఆర్థిక సన్నద్ధత. కాబట్టి, ఈ సీజన్‌లో మీ నిల్ రిటర్న్స్ ను దాఖలు చేయడం మర్చిపోకండి!

# ఇండియన్ రైల్వే మెగా గిఫ్ట్!

## టికెట్ ఇలా బుక్ చేసుకుంటే ఎక్స్ ట్రా డిస్కౌంట్!




భారతీయ రైల్వే తన ప్రయాణికుల కోసం ఒక అద్భుతమైన వార్తను మోసుకొచ్చింది. 'డిజిటల్ ఇండియా'ను ప్రోత్సహించడంతో పాటు, ప్రయాణికులకు తక్కువ ధరకే సేవలు అందించే లక్ష్యంతో కొత్త రాయితీని ప్రకటించింది. దీని కింద, మీరు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకుంటే నేరుగా డిస్కౌంట్ పొందవచ్చు. 3% డిస్కౌంట్ ఆఫర్ ఎలా పొందాలి సాధారణంగా రైలు ప్రయాణం చేసే వారు అన్-రిజర్వ్డ్ (జనరల్) టికెట్ల కోసం కౌంటర్ల వద్ద క్యూ కడుతుంటారు. అయితే ఇకపై రైల్ వన్ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో టికెట్లు బుక్ చేసుకుంటే, టికెట్ ధరపై 3% డిస్కౌంట్ లభిస్తుంది. ఈ రాయితీని పొందడానికి మీరు , డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ జూలై 14, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. రోజూ రైళ్లలో ప్రయాణించే వారికి 3 శాతం తక్కువగా అనిపించినా, నెలాఖరుకు ఇది గణనీయమైన మొత్తాన్ని ఆదా చేస్తుంది. ఏకైక యాప్.. అనేక సేవలు! రైల్వే శాఖ ప్రవేశపెట్టిన అవ యాప్ ఒక 'ఆల్ ఇన్ వన్' ప్లాట్‌ఫారమ్. దీని వల్ల ప్రయాణికులు వేర్వేరు యాప్‌లను వాడాల్సిన అవసరం ఉండదు. ఇందులో లభించే సేవలు:రిజర్వ్డ్ & అన్-రిజర్వ్డ్ టికెట్లు: ఒకే చోట అన్ని రకాల బుక్ చేసుకోవచ్చు. ప్లాట్‌ఫారమ్ టికెట్లు: క్యూలో నిలబడకుండా మొబైల్‌లోనే ప్లాట్‌ఫారమ్ టికెట్ పొందవచ్చు. లైవ్ స్టేటస్: రైలు ఎక్కడ ఉందో, ఏ ప్లాట్‌ఫారమ్‌కు వస్తుందో రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చు. స్టేటస్: మీ సీట్ కన్ఫర్మేషన్ వివరాలను సులభంగా చెక్ చేయవచ్చు. రాబోయే కాలంలో ప్రవేశపెట్టబోయే బుల్లెట్ రైళ్లు, అత్యాధునిక వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, ఇప్పుడు 'ఘఅశ్రీూఅవ' వంటి డిజిటల్ విప్లవాలు భారత రైల్వే రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నాయి. టికెట్ బుకింగ్‌పై అందిస్తున్న ఈ 3% డిస్కౌంట్ వంటి ప్రోత్సాహకాలు సామాన్యుడి జేబుకు భారం తగ్గించడమే కాకుండా, దేశాన్ని డిజిటల్ దిశగా నడిపించడంలో కీలక పాత్ర



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



## చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.